Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 196 గురువారం, మార్చి 28 2024 పేజీలు - 8 వెల : 3 రూ/..

Vindhya Health Care
Speciality Clinics & Laser Eye Hospital
Is CATARACT Blurring Your Vision ?
VISIT US TODAY!
Surgery Time is 10 Minutes or Less
Book Your Appointment
LANDLINE NO: 040-79636241, MOBILE : 9160854747
#13-94, 95, BESIDE JAAGRUTHI COLLEGE, MALAKAJGIRI, HYDERABAD.
DR. NAVANEETH SERVEY Cataract and Lasik Surgeon , Medical Retina Specialist
DR. TEJESWINI NESE M.B.B.S. (OSM), M.S.OBG (GANDHI) Gynaecologist, Obstetrician and Fertility Specialist
DR. RAHULKURAGANTI Orthopedic Surgeon

ఢిల్లీ చేరుకున్న
సిఎం రేవంత్, డిప్యూటి భట్టి

- కాంగ్రెస్ కమిటీలో ఎంపి స్థానాలపై తుది నిర్ణయం
- 8స్థానాలపై చర్చించనున్న నేతలు

న్యూఢిల్లీ,మార్చి27 :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్నారు. ఢిల్లీలో సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో పాల్గొనేందుకు ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీఈసీ సభ్యుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి హాజరుకానున్నారు. తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న లోక్‌సభ స్థానాలపై ఈ సమావేశంలో చర్చ జరగనుంది. ఇప్పటికే 2 దఫాల్లో 9 మందిని ఏఐసీసీ ప్రకటించింది. 8 స్థానాలు ఖమ్మం, భువనగిరి, మెదక్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్, ఆదిలాబాద్, వరంగల్‌పై సమావేశంలో చర్చించి సీఈసీ తుది నిర్ణయం తీసుకోనుంది. 8 స్థానాల్లో 6 స్థానాలపై ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. మూడు స్థానాలపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఖమ్మం , భువనగిరి, నిజామాబాద్ స్థానాలపై కాంగ్రెస్ నేతలు కుస్తీ పడుతున్నారు. ఖమ్మం నుంచి పొంగులేటి ప్రసాద్ రెడ్డి, మల్లు నందిని, తుమ్మల యుగంధర్, రాజేంద్ర ప్రసాద్‌లు టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరి నుంచి టికెట్ కోసం చామల కిరణ్, కంచర్ల చంద్రశేఖర్ రెడ్డి, గుత్తా అమిత్, కోమటి రెడ్డి ఫ్యామిలీ ప్రయత్నాలు చేస్తోంది. నిజామబాద్ టికెట్ బరిలో జీవన్ రెడ్డి, సునీల్ రెడ్డి, అనిత రెడ్డి ఉన్నారు. రాత్రికి అన్ని స్థానాలపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా గ్రౌండ్‌లోనే హస్తం శ్రేణులు ఉండనున్నాయి. పార్లమెంట్ స్థానాల వారీగా సమీక్షలు చేస్తూ రేవంత్ దిశానిర్దేశం చేస్తున్నారు.

లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్‌కు దక్కని ఊరట

- మధ్యంతర బెయిల్ నిరాకరించిన హైకోర్టు

న్యూఢిల్లీ,మార్చి27 : లిక్కర్ స్కామ్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట లభించలేదు. తన అరెస్ట్‌ను, ఈడీ కస్టడీకి పంపుతూ ట్రయల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ.. ఢిల్లీ హైకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. తనను అక్రమంగా ఈడీ అరెస్ట్ చేసిందని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. బుధవారం ఈ పిటిషన్‌ను న్యాయస్థానం విచారించింది. అయితే.. తనకు ఉపశమనం లభించవచ్చని ఆశించిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. అందుకు బదులుగా.. ఈడీకి న్యాయస్థానం ఒక నోటీసు జారీ చేసింది. కేజ్రీవాల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేసేందుకు గాను ఏప్రిల్ 2వ తేదీ వరకు ఈడీకి కోర్టు సమయం ఇచ్చింది. దీంతో.. కేజ్రీవాల్ ప్రస్తుతానికి జైలులోనే ఉండాల్సి ఉంటుంది. కాగా.. విచారణ సమయంలో ఇరువర్గాలకు చెందిన న్యాయవాదుల మధ్య వాడీవేడీగా వాదనలు కొనసాగాయి. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత సిట్టింగ్ సీఎంను అరెస్ట్ చేయడం సరికాదని కేజ్రీవాల్ తరపున న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టుకు తెలిపారు. కేజ్రీవాల్‌ను వెంటనే ఈడీ కస్టడీ నుంచి రిలీజ్ చేయాలని కోరారు. కేజ్రీవాల్, ఆమ్ ఆద్మీ పార్టీని నిర్వీర్యం చేసే ఉద్దేశంతోనే ఈడీ అరెస్ట్ జరిగినట్లు ఆయన కోర్టు ముందు ప్రస్తావించారు. పీఎంఎల్‌ఏ సెక్షన్ 50 ప్రకారం కేజ్రీవాల్ స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదని అన్నారు. కేజ్రీవాల్ ప్రాథమిక మానవ హక్కులను ఈడీ ఉల్లంఘించిందని, నేరాన్ని నిర్ధారిం చడంలో ఈడీ విఫలమైందని పేర్కొన్నారు. కేజ్రీవాల్ ఈడీ అరెస్ట్ రాజకీయ పరమైందని ఆరోపించారు. అటు.. ఈడీ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తమ వాదనలు వినిపించారు. ఇరువర్గాల వాదనలు విన్నాక.. ఢిల్లీ హైకోర్టు పైవిధంగా స్పందించింది.

తెలంగాణలో
మండుటెండలు

హైదరాబాద్,మార్చి27: తెలంగాణలో ఎండల తీవ్రత పెరిగింది. భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తుతన్నాడు. మంగళవారంఆదిలాబాద్ జిల్లాలో ఏ ఏడాదిలోనే అత్యధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాష్ట్రంలో రానున్న 3 రోజులు ఉష్ణోగ్రతలు పెరుగనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. సాధారణం ఉష్ణోగ్రతలు కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగే అవకాశముందని తెలియజేస్తూ ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ క్రమంలో ఆరుబయట పనిచేసేవారితో పాటు పగటి పూట ప్రయాణాలు చేసేవారు జాగ్రత్తగా ఉండాలని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తెలంగాణలో గత కొద్ది రోజులుగా పొడి వాతావరణం ఉండగా.. ప్రస్తుతం ఎండల తీవ్రత మరింత పెరిగింది. భానుడి భగభగలు ప్రారంభమయ్యాయి. మార్చి 26 నుంచి ఉష్ణోగ్రతలు మరింత అధికమయ్యాయి. ఈ ఏడాదిలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు ఆదిలాబాద్ జిల్లాలో నమోదయ్యాయి. మార్చి 26న తలమడుగు, జైనథ్ మండలాల్లో గరిష్ఠంగా 42.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదనైనట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

బేల మండలం చప్రాలలో 42.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా.. కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్‌లో 42 డిగ్రీలు నమోదయింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా 12 జిల్లాల్లో 40.8 డిగ్రీల నుంచి 42.3 డిగ్రీల మధ్య గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

లిక్కర్ కేసులో
నిజాలు కేజ్రీవాల్ వెల్లడిస్తారు

- భార్య సునీతా కేజ్రీవాల్ వెల్లడి

న్యూఢిల్లీ,మార్చి27 : ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ హై కోర్టులో ఢిల్లీ లిక్కర్ కేసులో నిజాలను బయటపెడతారని ఆయన సతీమణి సునీత కేజ్రీవాల్ తెలిపారు.లిక్కర్ కేసులో డబ్బు ఎక్కడుందో కోర్టులో వెల్లడిస్తారని.. ఆధారాలు కూడా తెలియజేస్తారని చెప్పారు. బుధవారం కేజ్రీవాల్ ను కలిసిన తర్వాత ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సునితా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. లిక్కర్ కేసులో కేజ్రీవాల్ కు సంబంధం లేదని.. ఆయనను అక్రమంగా అరెస్టు చేశారని మండిపడ్డారు.లిక్కర్ కేసులో ఈడీ అధికారులు 250కిపైగా దాడులు చేశారన్నారు. డబ్బు కోసం సోదాలు చేశారని.. కాని, వారికి ఏం కనిపెట్టలేకపోయారని చెప్పారు.మార్చి 28, గురువారం కోర్టులో కేజ్రీవాల్ అన్ని విషయాలను వెల్లడిస్తారని అన్నారు. లిక్కర్ కేసులో దేశ ప్రజలకు కేజ్రీవాల్ నిజాలను చెబుతారని తెలిపారు. రెండు రోజుల క్రితం కేజ్రీవాల్.. ఢిల్లీలో నీళ్ల సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని మంత్రి అతిషికి లేఖ రాశారని.. అందుకు కేజ్రీవాల్ పై కేంద్ర సర్కార్ కేసు నమోదు చేసిందన్నారు. ఢిల్లీని నాశనం చేయాలనుకుంటున్నారా?.. ప్రజలు ఇబ్బందులు పడాలని కోరుకుంటున్నారా? అంటూ కేంద్రాన్ని నిలదీశారు. కేజ్రీవాల్ జైలులో ఉన్నా.. ఆయన ఆత్మ ప్రజల్లో ఉందని సునీతా కేజ్రీవాల్ చెప్పారు. కాగా, ఈనెల 21 ఈడీ అధికారులు కేజ్రీవాల్ ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఏడు రోజుల ఈడీ కస్టడీలో ఉన్నారు కేజ్రీవాల్. ఈరోజుతో కస్టడీ ముగియడంతో గురువారం ఆయనను ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చనున్నారు ఈడీ అధికారులు.

సిఎం రిలీఫ్ ఫండ్
చెక్కుల కుంభకోణం

- హరీష్ రావు మాజీ పిఎ అరెస్ట్
- తమకు సంబంధం లేదని హరీష్ కార్యాలయం వెల్లడి

హైదరాబాద్,మార్చి27 : తెలంగాణలో మరో కేసు సంచలనంగా మారుబోతోంది. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్స్‌లో గోల్‌మాల్ జరిగిందని కేసు రిజిస్టర్ అయింది. ఇందులో మాజీ మంత్రి హరీష్‌రావు వ్యక్తిగత సిబ్బంది అరెస్టు కావడం కేసులో కీలకంగా మారుతోంది. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు నలుగుర్ని అరెస్టు చేశారు. వారిలో హరీష్‌రావు పీఏ నరేష్ ఉన్నాడు. జరుగుతున్న ప్రచారంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు కార్యాలయం స్పందించింది. 'హరీష్ రావు పీఏ సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాజేసిందనే వార్తతో జరుగుతున్న ప్రచారాన్ని ఖండిస్తున్నట్లు వెల్లడించింది. వాస్తవం ఏమిటంటే నరేష్ అనే వ్యక్తి హరీశ్ రావు వద్ద పీఏ కాదు. అతను ఒక కంప్యూటర్ ఆపరేటర్‌గా, తాత్కాలిక ఉద్యోగిగా హరీశ్ రావు కార్యాలయంలో పని చేసే వారు. ఆర్థిక, ఆరోగ్య మంత్రిగా పదవీకాలం పూర్తయిన తర్వాత, ప్రభుత్వ ఆదేశాలు డిసెంబర్ 5న ఆదేశాల ప్రకారం, ఆ ఆఫీస్‌ను తర్వాత రోజు రోజున మూసివేసి, సిబ్బందిని పంపేశాం. ఆ రోజు నుంచి నరేష్ అనే వ్యక్తితో హరీశ్ రావు కార్యాలయానికి ఎలాంటి సంబంధం లేదని పేర్కొంది.

ఎన్నికల బరిలోకి
సానియా మిర్జా..?

హైదరాబాద్,మార్చి27 : సార్వత్రిక ఎన్నికల వేడి తెలంగాణకు బాగానే తాకింది. టికెట్ల ఎంపికలో పార్టీ నేతలు జాగ్రత్తగా వ్యవహరి స్తున్నారు. తాజాగా కాంగ్రెస్ తరపున సాని యా మీర్జా హైదరాబాద్ లోక్‌సభ అభ్యర్థిగా బరిలోకి దిగను న్నట్లు ప్రచారం జోరుగా సాగుతోంది. బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ ఎన్నికల కమిటీ భేటీ అయ్యింది. ముఖ్యంగా తెలంగాణలోని అభ్యర్థులపై ప్రముఖంగా ఫోకస్ చేశారు. టికెట్ రేసులో ఇద్దరు ముగ్గురు నేతలు ఉండడం తో సర్వేలను దగ్గర పెట్టి ఎంపిక చేస్తున్నారు నేతలు. తాజాగా అందుకున్న సమాచారం.

పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

న్యూఢిల్లీ,మార్చి27 :దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలను హెచ్చరిస్తూ లిస్టు విడుదల చేసింది. అప్రమత్తంగా ఉండాలని సూచించింది. పలు రాష్ట్రాల్లో భారీ వర్షంతో పాటు ఉరుములతో కూడిన హెచ్చరికలు జారీ చేసింది. మార్చి 29, 30 తేదీల్లో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, మేఘాలయ, జమ్మూకాశ్మీర్, లడఖ్, గిల్గిత్-బాల్టిస్తాన్, హిమాచల్ ప్రదేశ్‌ల్లో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. ఇక నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపుర, సబ్‌హిమాలయన్‌ల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే హిమాలయ పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, జార?ండ్, ఒడిశా, పంజాబ్, హర్యానా, చండీగఢ్, యూపీ, రాజస్థాన్‌లో మార్చి 27-31 తేదీల్లో వర్షాలు

దమ్ముంటే మల్కాజిగిరిలో పోటీ చేయ్

రేవంత్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెటిఆర్ సవాల్

హైదరాబాద్,మార్చి27 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సవాల్ విసిరారు. దమ్ముంటే రాజీనామా చేసి.. ఎంపీ ఎన్నికల్లో మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయాలని రేవంత్‌కు కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మల్కాజ్‌గిరి పార్లమెంట్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ పని అయిపోయింది.. కేసీఆర్ శకం ముగిసింది. ఒక్క ఎంపీ సీటు కూడా గెలవరు అని రేవంత్ రెడ్డి అన్నారు. దమ్ముంటే ఒక్క సీటు గెలిచి చూపెట్టు అని నాకు రేవంత్ సవాల్ విసిరారు.

సైనిక్పురి ప్రధాన కూడలి

రోడ్డు పడువానామధ్యలో తవ్విన కాలువ

ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులులిపట్టించుకోని సంబంధిత అధికారులు

తెలంగాణ వీణ,మల్కాజ్గిరి.. సైనిక్ పూరి చౌరస్తా ప్రధాన రహదారి గుండా ప్రతిరోజు వేల లో వాహనాలు రాకపోకలు, సాగిస్తుంటాయి. అటువంటి చౌరస్తాలో రోడ్డు మధ్యలో పైప్ లైన్ కోసం రోడ్డును పడువాన తవ్వారు, పనులు పూర్తికాగానే పూల్చడం మరిచారు. అధికారుల నిర్లక్ష్యంతో వాహనదారులు రాత్రి సమయంలో ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారు ఆరోపిస్తున్నారు. ఈ రోడ్డు గుండా ప్రతిరోజు అధికారులు ప్రయాణిస్తుంటారు, కానీ ఈ సమస్యను మాత్రం పట్టించుకోరని స్థానిక ప్రజలు వాపోతున్నారు. అధికారులు ప్రజా సమస్యలను పక్కనపెట్టి సొంత పనులు పై నిమగ్నమయ్యారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణాలతో అధికారులు చలగాటం ఆడుకుంటున్నారని వాహనదారులు ఫాదచార్యులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారుల స్పందించి ఈ తవ్విన రోడ్డును పూడ్చి వాహనదారులు ప్రమాదాల గురికాకుండా చూడాలని స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి ని కలిసిన మాలసంఘాల అధ్యక్షులు డా పసుల రాంమూర్తి బత్తుల రాంప్రసాద్ జంగా శ్రీనివాస్ మేక వెంకన్న

తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి కాంగ్రెస్ కు పార్లమెంట్ ఎన్నికల్లో మాలల మద్దతు ఎస్ సి వర్గీకరణ కు మద్ధతు తెలిపిన బీజేపీ ని ఓడించాలి హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగృహం లో మాల సంఘాల అధ్యక్షులు మర్యాద పూర్వకంగా కలిశారు పలు సమస్య లపై వినతి పత్రం అందచేశారు

రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలుపడం మరియు తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కు పూర్తి స్థాయి కమీషనర్ ని నియమించి సంవత్సర కాలంగా ఆర్థిక శాఖలో పెండింగ్ లో ఉన్న ఎస్సీడిడి పథకాల నిధులను వెంటనే విడుదల చేసి లబ్ధిదారులకు న్యాయం చేయుట గూర్చి విజ్ఞప్తి.చేశారు మేము తెలంగాణ మాల సంఘాల సమైక్య తమరి దృష్టికి తేవడం ఏమనగా మార్పును ఆకాంక్షిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలనకు రావాలని పూర్తి త్రికరణ శుద్ధితో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు తిరిగి కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మా వంతు కృషి సఫలీకృతమైనందుకు మరియు ప్రస్తుతం జరగబోవు లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోని 17 నియోజకవర్గాలు మాల సంఘాల సమైక్య భేశరతుగా కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి సమైక్య ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగింది.ప్రస్తుత తరుణంలో భారతదేశం లో రాజ్యాంగం కాపాడబడాలంటే ఎస్సీ/ఎస్టీల రక్షణ సమగ్ర అభివృద్ధి జరగాలంటే హిందుత్వవాదుల కబంధ హస్తాల నుండి దేశాన్ని సుభిక్షంగా ఉంచాలంటే తప్పకుండా శ్రీ రాహుల్ గాంధీ మరియు మల్లికార్జున కార్గే గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీకి మరియు ఇండియా కూటమికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పాలనకు తెచ్చే బాధ్యత దేశంలోని ప్రతి ఓటర్కు ఉందన్న నగ్న సత్యాన్ని గ్రహించిన మాల సంఘాల సమైక్య రాబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కంటే ఎక్కువ పని చేయాలని నిర్ణయించడం జరిగింది అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో తమరి సారథ్యంలో ఆరు గ్యారెంటీ లతోపాటు ప్రత్యేకంగా ఎస్సీ/ఎస్టీలకు చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో అనేక సంక్షేమ పథకాలు ప్రకరించారు. దాంతోపాటు అసెంబ్లీలో కులగరణ చేస్తామంటూ తీర్మానం చేసి ఎస్సీ/ ఎస్టీ వర్గాల రిజర్వేషన్ల పెంపుకు పునాదులు వేశారు

ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల రక్షణకు పెద్దపీట వేసే కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ /ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద బాధితులైన ఎస్సీలకు సత్వర న్యాయం, ఉపశమనం మరియు పునరావసం అందించడంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అందించాల్సిన తక్షణ సహాయం నిధులు గత సంవత్సరం డిసెంబర్ నుండి నేటి వరకు పెండింగ్ లో ఉన్నాయి గతంలో మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ అంశాన్ని జాతీయ ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేయడంతో రూపాయలు రూ 4 కోట్లు ఓసారి, మరోసారి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రామకృష్ణ గారిపై ఎస్సీ/ఎస్టీ కేసు నమోదుకై సైఫాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో రూ 2 కోట్ల 25 లక్షలు ఓసారి మరియు మరో రూ 6 కోట్ల 75 లక్షలు విడుదల చేశారు. కానీ ప్రస్తుతము దాదాపు రూ 20 కోట్లకు పైగా ఎస్సీ/ఎస్టీ బాధితుల ఉపశమనం నిధులు ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్నవి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి మానిటరింగ్ 9 కోట్ల రూపాయలు రెండు నెలల క్రితం పంపగా ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉండి ఈనెల 18వ తేదీన ఐదు కోట్ల రూపాయలకు గాను బడ్జెట్ రిలీజ్ ఆర్డర్(బి) ఇవ్వడం జరిగింది కానీ ఏ ఎస్ ఓ ఇంతవరకు రాలేదు దీనివల్ల ఎస్సీ/ఎస్టీ అత్యాచార బాధితులు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారు. దీంతో పాటు ఎంతో ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యా నిధి పథకం కింద విదేశాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అన్ని అర్హతలు పొంది షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ హామీతో విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్న తెలంగాణ విద్యార్థులకు గత రెండు మూడు సంవత్సరాలుగా దాదాపు రూ 18 కోట్లు నిధులు రాష్ట్ర ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉండడంతో విదేశాల్లో ఉన్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు తమ చదువులను మధ్యలో ఆపే దీనస్థితిలో ఉన్నారు.

గత ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టామని గొప్పలు చెప్పుకుంటున్నారు, కానీ ఆ ప్రపంచ ప్రజాతంత్ర మేధావి జీవిత చరిత్రకు సంబంధించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచనలు ప్రసంగాలు 18 సంపుటాలు 22 పుస్తకాలు తెలుగులో పునర్ ముద్రన చేయుటకు ఎస్సీ.డి.డి వారు రూపాయలు 38 లక్షలు విడుదల చేయాలంటూ ఆర్థిక శాఖకు ఫైల్ గత సంవత్సరంలో ఆర్థిక శాఖకు పంపించారు కానీ అది నేటికీ పెండింగ్లో ఉండడంతో రాష్ట్ర ప్రజలకు ఆ మహనీయుని రచనలు/ ప్రసంగాలు అందుబాటులో లేకుండా పోవడంతో ఈ తరం సమాజానికీ ఆ మహనీయుని జీవిత చరిత్ర తెలుసుకోలేక పోతున్నారు. ఈ మూడు పథకాలే కాక మిగతా పథకాల పరిస్థితి కూడా ఇదే మాదిరిగా ఉంది కావున ఈ ప్రజా పాలనలో ప్రభుత్వం ఎస్సీ)ఎస్టీల సంక్షేమం పట్ల పూర్తి చిత్తశుద్ధితో ఉంది కాబట్టి వెంటనే షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు ఎస్సీ/ఎస్టీల పట్ల పూర్తి నిబద్ధత గల అధికారులకు పూర్తిస్థాయి కమిషనర్ బాధ్యతలను అప్పచెప్పి, ఆర్థిక శాఖలో పెండింగ్లో ఉన్న ఎస్సీ సంక్షేమ పథకాల నిధులను యుద్ధ ప్రాతిపదికన మంజూరు చేస్తూ లబ్ధిదారులకు పూర్తి అండగా మేము ఉన్నామని భరోసా కల్పించగలరని కోరుకుంటూన్నాము ఈ కార్యక్రమం లో

డా పసుల రాంమూర్తి జాతీయ అధ్యక్షులుమాల మహానాడు ఆఫ్ ఇండియా బత్తుల రాం ప్రసాద్మాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జంగా శ్రీనివాస్ తెలంగాణ మాల వారియర్స్ ఫౌండర్ రాష్ట్ర ప్రెసిడెంట్ మేక వెంకన్న దాసండ్ల ప్రభాకర్ మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ ప్రధాన కార్యదర్శి మేకల ప్రవీణ్ చెతన్ విజయ మన్నె గీత తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను

ప్రజలకు తెలియజేయాలి - మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి

తెలంగాణ వీణ, మల్కాజిగిరి..

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరాలని కార్యకర్తలు, అసోసియేషన్ నేతలకు సూచించారు. బుధవారం మౌలాలి డివిజన్ పరిధిలోని స్వాగత్ గ్రాండ్ హెూటల్ బ్యాంకెట్ హల్ లో యునైటెడ్ కాలానిస్ కల్చరల్ అస్సోసియేషన్ అద్వర్యంలో వివిధ కాలని అస్సోసియేషన్ కమిటీ సభ్యులతొ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు , కాంగ్రెస్ మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల గురించి నిరంతరం కృషి చేస్తానని ఆమె తెలిపారు. మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ తన ఎల్లవేళలా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అసోసియేషన్ సభ్యులకు హామీ ఇచ్చారు. మన పార్లమెంటరీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ఆయన కోరారు రానున్న పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ అధ్యక్షుడు చుంకు శ్రీనివాస్,వంశీ మోహన్, లోహిత్ రెడ్డి,శ్రీనివాస్,సత్యనారాయణ,దశరద్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్,డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్,%+అజ%సతిష్ కుమార్,మదర్ బాయ్,సంతోష్ రాందాస్,బి కే శ్రీనివాస్,మంద భాస్కర్,సందీప్ గౌడ్,ఎల్లమ్,ఫారుక్,తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

తెలంగాణ వీణ ,మల్కాజిగిరి..

తెలంగాణ భవన్లో నిర్వహించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి బుధవారం మల్కాజ్ గిరి నియోజకవర్గం కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలతో కలిసి మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తరలి వెళ్లారు. ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొమ్మటి సాంబయ్యకే వరంగల్ ఎంపీ టికెట్ ఇవ్వాలని జిల్లెల్ల ప్రశాంత్

తెలంగాణ వీణ /వరంగల్ ప్రతినిధి అధికార పార్టీ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు వరంగల్ పార్లమెంట్ స్థానం ఆసక్తికర చర్చగా ఎదురుచూస్తున్న పోరాటాల పురిటిగడ్డ వరంగల్ పార్లమెంట్ స్థానం ఇప్పుడు హాట్ ఫేవరెట్గా మారింది. ఎస్సీ రిజర్వ్ కేటాయించిన ఈ స్థానం నుండి పోటీ కోసం పలువురు కీలక నేతలు పోటీ పడుతున్నారు. ఇప్పటికే అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకుని ఒక్క ఛాన్స్ అని వేడుకుంటున్నారు అశావాహులు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీనేతలు గెలుపు వ్యూహాల్లో నిమగ్నమయ్యాయి ఎస్సీ రిజర్వుడు వరంగల్ ఎంపీ టిక్కెట్ కోసం ఆరాటపడుతున్న ఆ నేతల లో దొమ్మటి సాంబయ్యకే టికెట్ ఇవ్వాలని దామెర మండలం పులుకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లెల్ల ప్రశాంత్ అన్నారు వరంగల్ లోక్ సభ ఎంపీ టికెట్ సాంబయ్య అధిష్టానం పరిశీలించాలని వేడుకుంటున్నారు వరంగల్ నుండి బలమైన నేతను బరిలో దింపి వరంగల్ లోక్ సభ ఎన్నికల అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కృషి ఉన్నా ఆ బలమైన దళిత నేత దొమ్మటి సాంబయ్య వివిధ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో ఆ స్థానంలో పోటీ చేసిన వ్యక్తి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన వ్యక్తి దొమ్మటి సాంబయ్య అని కొనియాడారు ప్రజాబలం కలిగిన నేతలలో ఒకరైన దొమ్మటి కాబట్టి రాబోయే ఎన్నికల్లో బరిలోకి సాంబయ్య ను దింపేందుకు రాష్ట్ర రాజకీయ పార్టీల్లో మేధోమథనం చేయాలని డిమాండ్ చేశారు

ప్రజల నమ్మకానికి అనుగుణంగా అభివృద్ధికి బాటలు వేస్తా

- ఆత్మీయ సమ్మేళన సభలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:

ఐదు దశాబ్దాలుగా నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అందించిన సేవల ఫలితంగానే తనని ఎమ్మెల్యేగా ఎన్నుకొని చట్టసభకు పంపారని కొత్తగూడెం శాసనసభ సభ్యులు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ హమాలీ కాలనీ గ్రామ పరిధిలో ప్రజలు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన సభలో కూనంనేని మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకునికి ప్రజాదరణ లభిస్తుందని ఇటీవల జగిరిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయని అన్నారు. పేద ప్రజలు కార్మికులు కర్షకుల కోసమే పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అధికారం ఉన్నా లేకున్నా యావత్ కమ్యూనిస్టు పార్టీ ప్రజలపక్షమే వహిస్తుందని తెలిపారు. ప్రజల నమ్మకానికి అనుగుణంగా ప్రజాసమస్యలకు పరిస్కారంకోసం అనునిత్యం శ్రమిస్తానని నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే విషయంలో అధికారపార్టీపైన పోరాడేందుకు వెనుకాడబోనని పునరుద్గాటించారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో మునుపెన్నడూలేని విధంగా వందరోజుల్లోనే రూ.ఐదు కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించామని పేర్కొన్నారు. అనంతరం గ్రామ ప్రజలు కూనంనేనితో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాను శాలువాలు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ.రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే.సారయ్య, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, బంధం నాగయ్య, నాయకులు బాతులా సురేష్, పల్నాటి ప్రశాంత్, గుత్తుల శ్రీనివాస్, మిర్యాల రాము, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

భరతుడి విజయం ఖాయం

నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధి బీజేపీ తోనే సా ధ్యం

నాగర్ కర్నూల్ ఎంపీ: రాములు

అచ్చంపేట , అచ్చంపేట ఆత్మ గౌరవాన్ని నిల బెట్టడంతో పాటు, ఈప్రాంతాన్ని అన్ని రంగాలలో అభి వృద్ధి పథంలో నడిపించానని నాగర్ కర్నూల్ ఎంపీ పో తుగంటి రాములు అన్నారు. బుదవారం బీజేపీ అచ్చంపేట నియోజకవర్గ విస్తృత స్తాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అథితిలుగా రాములు, జాతీ య బీసీ కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారీలు పాల్గొ న్నారు. ఈసందర్భంగా రాములు మాట్లాడుతూ ఐదేళ్ల పాటు నాగ %ా% ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లానన్నారు. ఈప్రాంత ప్రజల చిరకాల వాంచ అయిన మాచర్ల- గద్వాల రైల్వేలైన్ ఏర్పాటుకు ఈమధ్యనే కేంద్ర ప్రభుత్వం సర్వేకు అదేశించిందన్నారు. అదేవిదంగా కల్వకుర్తి నుండి శ్రీశైలం వరకు నాల ్నగులైన్ ల రోడ్డు ఏర్పాటు చేసేందుకు అనుమతులు తీ సుకు రావడం జరిగిందన్నారు. మద్ది మడుగు నుండి భూత్ పూర్ వరకు నేషనల్ హైవే ఏ ర్పాటు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరడం జరిగిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను గెలిపించేందుకు ప్రతి ఒక్కకు ప్రత్ ృషి చేయాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అభివృద్ధి బీజేపీతోనే సా ధ్యమన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుదా కర్ రావు, రాష్ట్ర నేతలు సుదాకర్ రెడ్డి, నరేందర రావు, మంగ్యానాయక్, బాలాజి, అసెంబ్లీ కన్వీనర్ రేణ య్య, నాగరాజు, శ్రీనునాయక్, చందూలాల్ తదితరులు పా ల్గొన్నారు.

బైక్, ఈత వణం తగలబెట్టిన గుర్తుతెలియని వ్యక్తులుల

తెలంగాణ వీణ/అచ్చంపేట. . అర్ధరాత్రి ఈతవనంతో పాటు బైక్ ను తగలబెట్టిన సంఘటన అచ్చంపేట మండలం చౌటపల్లి గ్రామంలో జరిగింది. బాధితుడు దశరథం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .అచ్చంపేట మండలం చౌటపల్లి గ్రామానికి మండలం చౌటపల్లి గ్రామ సమీపంలో అచ్చంపేట పట్టణానికి చెందిన మధు గౌడ్ కు చెందిన నాలుగు ఎకరాల ఈతవనాన్ని నల్లగొండ జిల్లా సీతారాలకు చెందిన దశరథం అనే వ్యక్తి లీజు కు తీసుకొని కళ్ళు గీస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఈత వనం లోని కొన్ని చెట్లతో పాటు తన బైకును తగలబెట్టారని బాధితుడు దశరథం తెలిపాడు. గత నెల రోజులు వ్యవది లో మూడుసార్లు ఈత వనానికి నిప్పు పెట్టి చెట్లను తగలబెట్టినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధితులు దశరథం ,మధు గౌడ్ తెలిపారు. దాదాపు లక్షన్నర వరకు నష్టం వాటిల్లి నట్లు బాధితులు తెలిపారు.

బీఆర్ఎస్ కు భారీ షాక్...

కాంగ్రెస్ లో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి చేరిక....

తెలంగాణవీణ , కాప్రా : ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు భారీ షాక్ తగిలింది. బుధవారం ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ,ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి సమక్షంలో కాప్రా సర్కిల్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్బగా పార్టీలో చేరిన పావని రెడ్డికి పార్టీ కండువాలను కప్పి సిఎం రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన నడుస్తుందని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల అమలతో అన్ని పార్టీల దృష్టి కాంగ్రెస్ వైపు మళ్లిందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి ,అంజి రెడ్డి ,సీతారాం రెడ్డి పాల్గొన్నారు, కార్పొరేటర్ పావనిరెడ్డితో పాటు పలువురు బీర్ఎస్ నాయకులను కాంగ్రెస్ లో చేరారు. వారిలో నాయకులు సుదర్శన్ రెడ్డి , వంజరి ప్రవీణ్ ,వెంకట్ రెడ్డి ,సురేందర్ చారి ,బల్ నర్సింహ ,కాశ్యపి రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,నాగేశ్వర్ రెడ్డి ,కృష్ణ రెడ్డి వెంకట్ రెడ్డి ,విజయేందర్ ,నర్సిములు ,కాంత రెడ్డి ,రాజు ,సాయి ,శ్రీనివాస్ ,కుందంపల్లి నర్సింహా ,గోవర్ధన్ ,రాజేంద్ర ప్రసాద్ ,సత్తి రెడ్డి ,రెడ్డిఅప్ప రెడ్డి ,సుధాకర్ ,సింగం రాజు ,మోహన్ ,రాకేష్ లు ఉన్నారు .

ఉస్మానియా యూనివర్సిటీ తలపెట్టిన రెండు రోజుల జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ జషన్

తెలంగాణ వీణ/ఓయూ: ఎ-సైన్మా ఠాగూర్ ఆడిటోరియంలో బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొ. ఆర్. లింబాద్రి.. సమాజ పురోగమనంలో సినిమా పాత్ర ఎంతో గొప్పదని చెప్పారు. మన కట్టు, బొట్టు, భాష, భవితను సినిమా అమితంగా ప్రభావితం చేస్తుందన్నారు. ఎన్ని పుస్తకాలు చదివినా అర్ధం కాని విషయాలు 2-3 గంటల సినిమా చూస్తే స్పష్టమవుతాయని చెప్పారు . కొత్త కథలను నవీనంగా ఆవిష్కరిచడంలో నూతన దర్శకులకు సాంకేతికత ఎంతో దోహదం చేస్తోందని అన్నారు.

& Mass Communication, Osmania University
In ... tion with
...ure, Go... telangana

షార్ట్ ఫిల్మ్స్ దే భవిష్యత్ అని తెలంగాణ భాష, సాంస్కృతిక విభాగం సంచాలకుడు డా. మామిడి కృష్ణ అన్నారు. సినిమా పరిణామక్రమం గురించి వివరించిన ఆయన వినూత్నంగా ఆలోచించడం, అవరోధాలను అధిగమించడమే కీలకమని చెప్పారు. మానవీయ విలువలను సినిమా ప్రభావితం చేస్తుందని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డి. రవీందర్ చెప్పారు. 3 ఏళ్లుగా యూనివర్సిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

106 ఏళ్ల యూనివర్సిటీ చరిత్రలో నిర్వహిస్తున్న ఇదే తొలి ఫిల్మ్ ఫెస్టివల్ అని పేర్కొన్న ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ కె. అర్జున్ రావు వేడుక విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు అతిథులను ఆహ్వానించిన జర్నలిజం విభాగధిపతి డా. టి. సతీశ్ కుమార్ రెండు రోజుల పాటు జరగబోయే కార్యక్రమాల గురించి వివరించారు. ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లో భాగంగా షార్ట్ ఫిల్మ్స్, టీజర్ కట్ పోటీలు, ఇండస్ట్రీ ప్రముఖుల చేత ప్యానెల్ డిస్కషన్ నిర్వహిస్తున్నారు.

ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

తెలంగాణ వీణ - కూకట్ పల్లి... బుధవారం బాలానగర్ డివిజన్ లోని రాజు కాలనీ లో గల ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం, దుర్గమాతా ఆలయ పునర్నిర్మాణ మహోత్సవంలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొని, ప్రసన్న ఆంజనేయునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితుల ఆధ్వర్యంలో , దేవాలయ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవాలయాలు మానసిక ప్రశాంత నిలయాలని అన్నారు. ఆలయానికి తన వంతు సహ కారం అందిస్తాని తెలిపారు. ఆలయ నిర్మాణం త్వరగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రమేష్, డివిజన్ కార్యదర్శులు లక్ష్మణ్, వెంకటసేనా రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు శివరంజని, సూర్య ప్రకాష్ రెడ్డి, చంద్రప్రకాశ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ 100 ఎకరాల భూమిలో చేపట్టబోతున్న హైకోర్టు నిర్మాణం వెంటనే ఆపివేయాలి - ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ

PRESS CLUB
మీడియా సమ
భారతీయ వి... పరిషత్

తెలంగాణ వీణ/ఓయూ: ఏబీవీపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఈరోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం నాశనానికి కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేయబోతుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు నెలలు కూడా గడవకముందే ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ అస్తిత్వం దెబ్బతినేలా ,యూనివర్సిటీ మనుగడ కోల్పోయేలా యూనివర్సిటీ పై వివక్షత చూపుతూ ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ కి సంబంధించిన 100 ఎకరాల భూమిని హైకోర్టు నూతన భవనానికి కేటాయిస్తూ జీవో నెంబర్ 55 ను విడుదల చేసింది.హైకోర్టు నూతన భవనానికి కేటాయించినటువంటి యూనివర్సిటీ భూమి బయోడైవర్సిటీ పార్కుకు సంబంధించినదని ,వందల రకాల జంతు మరియు పక్షి జాతులు,ఔషధ వృక్ష జాతులు ,కొన్ని లక్షల వృక్ష సంపద కలిగి ఉండి విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడుతూ రైతన్నలకు చేయూతగా ఉన్నటువంటి ప్రదేశాన్ని చరిచి వేయడం సరికాదని విద్యార్థులకే కాదు రైతన్నలకు కూడా అన్యాయం చేస్తున్నట్టె అని 55 జీవోని వెనుకకు తీసుకొని హైకోర్టు నూతన భవనా వేరొక చోట భూమి కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనవరి మాసం నుండి ఏబీవీపీ అనేక కార్యక్రమాలు చేస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా కూడా యావత్ విద్యార్థి లోకం మరియు ఎంతోమంది న్యాయవాదులు ప్రతిపక్షాలు ఇది సరైన నిర్ణయం కాదని ప్రభుత్వానికి విన్నపించుకున్న కూడా తమకేమీ పట్టదు అన్నట్టు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాత్రికి రాత్రి దొంగ చాటుగా యూనివర్సిటీ భూమిని అన్యక్రాంతం చేసి నేడు శంకుస్థాపనకు సిద్ధమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వాలు మారిన విద్యాసంస్థల భూకబ్జాలు ఆగడం లేదని,ముఖ్యంగా ఉద్యమ కేంద్రాల అయినటువంటి ఎంతోమంది పేద బిడ్డలకు జీవితానిచ్చే విశ్వవిద్యాలయాల భూములు ఆక్రమించడం సిగ్గుచేటని అన్నారు.విశ్వవిద్యాలయాలు అస్తిత్వాన్ని కోల్పోతే విద్య మనుగడే కోల్పోతుందని, తెలంగాణ పేద విద్యార్థులకు అండగా ఉండవలసిన ప్రభుత్వాలు యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తూ విద్యార్థి లోకానికి తెలంగాణ సమాజానికి తీరని అన్యాయం చేస్తుందని అన్నారు.సమాజంలో ఎవరికైనా అన్యాయం జరిగితే న్యాయస్థానానికి వెళ్లి న్యాయం కోసం పోరాడుతారు కానీ న్యాయ స్థానమే విద్యార్థులకు అన్యాయం చేసే దిశగా కొంతమంది న్యాయమూర్తులు తీసుకున్న నిర్ణయం వల్ల జరిగిన అన్యాయాన్ని ఏ న్యాయస్థానానికి వెళ్లి న్యాయం చేయాలని కోరాలి అన్నారు.ప్రభుత్వాలు తమ మెప్పుకోసం,తమ స్వలబ్దికోసం,రియల్ ఎస్టేట్ దందాల కోసం పేద విద్యార్థుల జీవితాలను బలి చేస్తుందని మండిపడ్డారు.ప్రభుత్వం తీసుకున్న ఇటువంటి నిర్ణయం న్యాయ వ్యవస్థను చెప్పు చేతుల్లో పెట్టుకోవడానిక అని ప్రశ్నించారు.అక్రమంగా ప్రభుత్వం దొంగల్ల ప్రవర్తిస్తూ అర్ధరాత్రి పనులు ప్రారంభించడం ప్రభుత్వం యొక్క చెడు నిర్ణయానికి నిదర్శనం,ఎక్కడ విద్యార్థులు విద్యార్థి సంఘాలు అడ్డుకుంటాయో అనే భయంతో భారీ ఎత్తున పోలీస్ లను మోహరించి విద్వంసం చేస్తు అడ్డుకుంటున్న విద్యార్థుల బెదిరించి ముందస్తురస్తులు చేయడం సిగ్గుచేటని,ఇది అన్యాయాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడమే అని అన్నారు.హై కోర్ట్ బిల్డింగ్ కమిటీ ఇంత వరకు షిఫ్టింగ్ కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వక ముందే అత్యుచాహం చూపుతూ శంకుస్థాపన కు వచ్చే హై కోర్ట్, సుప్రీం కోర్టు జడ్జి లకు అక్కడ ఎటువంటి ఉద్యాన వనం లేదు అని చుపెట్టలనే ప్రయత్నం చేస్తున్న అవినీతి అధికారులు. ఎలక్షన్ రూల్స్ పాటించకుండా ఎలక్షన్ కోడ్ వచ్చిన తర్వాత హైకోర్టు నూతన భవన నిర్మాణానికి అక్రమంగా విశ్వవిద్యాలయ భూమిని ధ్వంసం చేయడానికి సిద్ధమైన రాష్ట్ర ప్రభుత్వం.శంకుస్థాపనను అడ్డుకుంటామని ఏబీవీపీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ లెక్కచేయకుండా శంకుస్థాపన చేయడానికి సిద్ధమైందని దీనిని ఏబీపీ తీవ్రంగా ఖండిస్తుంది అన్నారు.భారత ప్రధాన న్యాయమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారనే సమాచారం మా దృష్టికి రావడంతో భారత ప్రధాన న్యాయమూర్తిని అగౌరపరిచే విధంగా ఏబీవీపీ ఎటువంటి కార్యక్రమాలు తీసుకోదని ,భారత ప్రధాన న్యాయమూర్తిని గౌరవిస్తూ శంకుస్థాపనను అడ్డుకునే నిర్ణయం వెనక్కి తీసుకున్నామని,ఇకనైనా వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని వెంటనే పనులు నిలిపివేయాలని, జీవో 55 ను రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు.లేనియెడరా ప్రభుత్వం విద్యార్థి పరిషత్ చేయబోయే ఉద్యమాలను చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్టేట్ యూనివర్సిటీస్ కన్వీనర్ జీవన్,స్టేట్ జాయింట్ సెక్రెటరీలు శ్రీనాథ్,పృద్వి,కళ్యాణి పాల్గొన్నారు.

వైసిపి పాలనతో విసిగిపోయిన జనం

మళ్లీ టిడిపికే పట్టం కడతారు:కొల్లు

మచిలీపట్నం,మార్చి27: వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అన్ని వర్గాల వారు ఎందుకు ఓటేశామా అంటున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర అన్నారు. జగన్‌రెడ్డి రాక్షస పాలనకు అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయన్నారు. టీడీపీ హయాంలోనే అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయన్నారు. ఐదేళ్లలో బందరు నియోజకవర్గంలో ఏ మాత్రం అభివృద్ధి జరగలేదన్నారు. కొనకళ్ళ నారాయణరావు ఎంపీగా ఉన్న సమయంలో జాతీయ రహదారి నిర్మించడం జరిగిందన్నారు. బందరు పోర్టు నిర్మాణానికి భూములు సేకరించామన్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే రివర్స్ టెండర్‌తో పోర్టు పనులు ఆగిపోయాయన్నారు. జి ప్లస్ 3 ఇళ్లు ఇస్తామన్న సీఎం జగన్ మాట తప్పారన్నారు.జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కక్షసాధింపు చర్యలు తప్ప అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. అమరావతి రాజధానిని కాదన్న జగన్‌కు పుట్టగతులుండవన్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి పునరంకితం కావాలన్నారు. చంద్రబాబు హయాంలో నూతనంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్‌లో పోలవరం ప్రాజెక్టును నిర్మించిన ఘనత దక్కిందన్నారు. పట్టిసీమను తీసుకువచ్చి రైతులకు సాగునీరందించారన్నారు. జగన్‌రెడ్డి హయాంలో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర లేకుండా పోయిందన్నారు. ప్రభుత్వానికి ఇచ్చిన ధాన్యానికి ఇప్పటి వరకు చాలా మంది రైతులకు డబ్బు చెల్లించలేదన్నారు. వైసీపీకి ఓటు వేయలేదని, తమకు తాగునీరందించడం లేదని మహిళలు వాపోతున్నారని అన్నారు. పేదలపై భారాలు వేయటమే తప్ప మరొకటి తెలియదని విమర్శించారు. పార్టీ సభ్యత్వం 29నుంచే నమోదు అవుతుందన్నారు. రాష్ట్రంలో నాటుసారా, కల్తీ మద్యం ఏరులై పారుతోందన్నారు. జంగారెడ్డిగూడెంలో కల్తీసారా తాగి 42మంది మరణిస్తే సహజ మరణాలని సీఎం జగన్‌రెడ్డి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల పక్షాన పోరాడుతూ మళ్లీ చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు.

విమెన్స్‌డే సందర్భంగా జొమాటో సరికొత్త నిర్ణయం.. మహిళా

ఉద్యోగులకు కుర్తా యూనిఫాం

హైదరాబాద్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంద ర్భంగా ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమా టో సరికొత్త నిర్ణయం తీసుకుంది. సంస్థలో పనిచేస్తున్న డెలివరీ విమెన్‌కు కొత్త డ్రెస్ కోడ్‌ను ప్రకటించింది.

వారికి సౌకర్యంగా ఉండేందుకు టీషర్ట్‌కు బదులు కుర్తాలను అందించింది. ఇకపై యూనిఫాంలో భాగ ంగా కచ్చితంగా టీషర్ట్ ధరించాలనే నియ మం ఏమీ లేదని స్పష్టం చేసింది. టీషర్ట్‌కు బదులు ఎరుపు రంగు కుర్తాను ఎంచుకోవచ్చని వెల్లడి ంచింది .చాలా మంది మ హిళా డెలివరీ ఉద్యోగులు టీషర్ట్ అసౌ కర్యంగా ఉందనే అభిప్రాయం వ్యక్తం చేయ డంతో ఈ నిర్ణయం తీసు కున్నట్లు సంస్థ తెలి పింది. ఈ మేరకు మహిళా ఉద్యోగులు కొత్త యూనిఫాం ధరించి ఫొటో షూట్‌లో పాల్గొన్న వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసి ంది. కొత్త యూ ఫాంపై మహిళా ఉద్యో గులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జొ మాటో నిర్ణయంపై పలువురు నెటిజన్లు సైతం ప్రశంసలు కురిపిస్తున్నారు.

టోకెన్లు లేని భక్తులకు 18

గంటల్లో శ్రీవారి దర్శనం

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు దివ్యక్షేత్రానికి తరలివస్తున్నారు. దీంతో 15 కంపార్టుమెంట్లు నిండిపోగా టోకెన్లు లేని భక్తులకు 18 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధి కారులు వివరించారు.నిన్న స్వామివారిని 63,831 మంది దర్శించుకోగా 25,367 మంది భక్తులు తలనీలాలు సమర్ప ించు కు న్నారు. భక్తులు సమర్పించుకున్న కాను కల ద్వారా హుండీ ఆదాయం రూ.3.36 కోట్లు వచ్చిందన్నారు.పురుషామృగ వాహ నంపై సోమస్కందమూర్తి విహారంతిరుపతి కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కామాక్షి సమేత సోమస్కందమూర్తి పురుషామృగ వాహనంపై పురవీధుల్లో విహ రించారు. అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఉదయం సుప్రభాతం అనంతరం అభిషేకం చేశారు.

తిరుమలలో ఆ నాలుగు రోజులు ఆర్జిత సేవలు రద్దు

తిరుమల : శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల సందర్భంగా తిరుమలలో నాలుగురోజుల పాటు పలు సేవలను రద్దు చేశారు. మార్చి 20 నుంచి 24వ తేదీ వరకు జరుగనున్న తెప్పోత్సవాల సందర్భంగా మార్చి 20, 21వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, మార్చి 22, 23, 24వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ప్రతిరోజు రాత్రి 7 నుంచి 8 గంటల వరకు పుష్కరిణిలో స్వామి, అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని వివరించారు.తొలిరోజు మార్చి 20న శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామ చంద్రమూర్తి తెప్పలపై పుష్కరిణి మూడు చుట్లు తిరిగి భక్తులకు కనువిందు చేయనున్నారని వెల్లడించారు.

వనదుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే

మెదక్ : ఏడుపాయల జాతర సందర్భంగా వనదుర్గ భవాని అమ్మవారిని నర్సాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి శనివారం మధ్యాహ్నం దర్శించుకున్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, తన మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పాలకమండలి సభ్యులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.

ఆర్థిక భరోసా అందట్లేదు..

మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌కు సవాల్‌గా ఫండింగ్

న్యూఢిల్లీ : ఆర్థిక స్వేచ్ఛ, సాధికారతల కోసం పోరాడుతున్న మహిళలు.. ఆంత్రప్రెన్యూర్స్‌గా రంగంలోకి దిగుతున్నారు. ఆ రంగం.. ఈ రంగం అన్న తేడా లేకుండా దాదాపు అన్ని రంగాల్లోనూ అడుగిడుతున్నారు. అయితే ఇప్పుడు వీరందరికీ ఓ ప్రధాన సవాల్ ఎదురవుతున్నది. మదుపరుల విశ్వాసాన్ని చూరగొనడం, వారి నుంచి నిధుల సమీకరణ పొందడంలో అనేక అడ్డంకుల్ని చవిచూస్తున్నారు.దీంతో ఈ పోటీ వ్యాపార ప్రపంచంలో మహిళా ఆంౖ తప్రెన్యూర్స్ సాధికారతకు మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న అభిప్రాయాలు 'ప్రపంచ మహిళా దినోత్సవం' వేళ వినిపిస్తున్నాయి. కంపెనీలు, ఇన్వెస్టర్లు.. మహిళల్ని చిన్నచూపు చూస్తున్నారని, పురుషులపట్ల పక్షపాత ధోరణిని అవలంభిస్తున్నారని తాజా ఓ రిసెర్చ్‌లో తేలింది.62 శాతం మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌కు ఈ అనుభవం ఎదురైందన్న సదరు రిసెర్చ్.. నిధుల సమీకరణ సవాల్‌గా పరిణమిస్తున్నదని చెప్పడం గమనార్హం. '2022, 2023 మధ్య మహిళా నేతృత్వంలోని స్టార్టప్‌లు సేకరించిన నిధులు 2.4 బిలియన్ డాలర్ల నుంచి 480 మిలియన్ డాలర్లకు పడిపోవడం ఇందుకు నిదర్శనం' అని పిక్‌మైవర్క్ సహవ్యవస్థాపకురాలు కాజల్ మాలిక్ తెలిపారు. కాగా, 'అత్యుత్తమ సంస్థల్లో మహిళల ప్రాతినిథ్యం 2021తో పోల్చితే 2023లో 21 నుంచి 26 శాతానికి పెరిగింది.సామాజిక, ఆర్థికపరమైన అవరోధాలను అధిగమించేలా

మరింత చేయూతనందిస్తే మహిళా ఉద్యోగులు మరెన్నో విజయాలను సాధించగలరు' అని గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియా సీఈవో యశస్విని రామస్వామి అన్నారు. 'మహిళా ఉద్యోగులను కంపెనీలు కూడా ప్రోత్సహించాలి. వారి వృత్తిగత లక్ష్యాల సాధనకు తగినవిధంగా సహకరిస్తూ కృషి చేయాల్సిన అవసరం ఉన్నది' అని యెస్‌మేడమ్ వ్యవస్థాపకుల్లో ఒకరైన ఆకాంక్ష వైష్ణోయ్ అన్నారు.పెరిగిన మహిళా డైరెక్టర్లుగడిచిన ఐదేండ్లకుపైగా కాలంలో దేశంలోని ఆయా కంపెనీల్లోని బోర్డుల్లో మహిళా డైరెక్టర్ల సంఖ్య క్రమేణా పెరిగింది. ఈ క్రమంలోనే గత ఏడాది 18.3 శాతానికి వచ్చినట్టు శుక్రవారం విడుదలైన డెలాయిట్ నివేదిక స్పష్టం చేసింది. 2018లో ఇది 13.8 శాతమే. 'వుమెన్ ఇన్ ది బోర్డ్‌రూమ్: ఏ గ్లోబల్ పర్‌స్పెక్టివ్' పేరిట ఈ రిపోర్టు విడుదలైంది. అయితే ప్రపంచ సగటు 23.3 శాతంగా ఉన్నది.కాగా, 50 దేశాల్లోని 18,000లకుపైగా సంస్థల బోర్డులను విశ్లేషించి ఈ నివేదికను డెలాయిట్ రూపొందించింది. ఇందులో 400 భారతీయ కంపెనీల బోర్డులనూ పరిశీలించారు. ఇదిలావుంటే 2018తో పోల్చితే 2023లో మహిళా సీఈవోలు 3.4 శాతం నుంచి 5.1 శాతానికి పెరిగారు. రంగాలవారీగా అత్యధికంగా దేశీయ లైఫ్‌సైన్సెస్-హెల్త్‌కేర్ సంస్థల్లోనే మహిళా డైరెక్టర్లు 21.3 శాతంగా ఉన్నారు.

రెండో స్థానంలో టెక్నాలజీ, మీ డియా, టెలీకమ్యూనికేషన్స్ కంపెనీల బోర్డుల్లో మహిళలు 20.5 శాతంగా ఉన్నారు. ఆ తర్వాత కన్స్యూమర్ బిజినెస్ (19.7 శాతం), తయారీ (17.4 శాతం), ఆర్థిక సేవల (16.9 శాతం) సంస్థలున్నట్టు డెలాయిట్ ఈ నివేదికలో పేర్కొన్నది.

స్థిరాస్తి బాగుంటేనే రాష్ట్రాభివృద్ధి

: మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : స్థిరాస్తి రంగం బాగుంటేనే రాష్ట్ర అభివృద్ధి జోరుగా సాగుతుందని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ క్రెడాయ్ ఆధ్వర్యంలో శుక్రవారం హైటెక్స్ వేదికగా 13వ ఎడిషన్ ప్రాపర్టీ షో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రియల్ ఎస్టేట్ రంగానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నిస్తామని చెప్పా రు.రిజిస్ట్రేషన్ల విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్న మాట నిజమేనని, ఈ విషయంలో బిల్డర్లు తమ అనుభవాలను సలహాలు, సూచనల రూపంలో ఇస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని 360 డిగ్రీలలో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మూసీ సుందరీకరణ, ఎలివేటెడ్ కారిడార్, పాత బస్తీలో మెట్రో విస్తరణతోపాటు రాబో యే రోజుల్లో హైదరాబాద్‌లో తాగునీటి సరఫరాను మరింత పెంచుతామని తెలిపారు.ఇన్నర్ రింగు, ఔటర్ రింగు,

రీజినల్ రింగు రోడ్డులకు అనుసంధానంగా రేడియల్ రోడ్లు, లింకు రోడ్లు, అప్రోచ్ రోడ్లతో రహదారులను అభివృద్ధి చేస్తామని చెప్పారు. తమది ఫ్రెండ్లీ సర్కార్ అని, రియల్టర్లు అని, వ్యాపారులు అని వేర్వేరుగా చూడబోమని అన్నారు. ధరణిలో పెండింగ్‌లో దాదాపు తొమ్మిది లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, రెవెన్యూ లొసుగులను తొలగించి సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.రాష్ట్ర ప్రగతికి నిర్మాణ రంగం వెన్నెముకలా పనిచేస్తున్నదని, ప్రభుత్వ ప్రోత్సాహం ఉండాలని ఆశిస్తున్నామని క్రెడాయ్ హైదరాబాద్ అధ్యక్షుడు వీ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తీసుకునే పాలసీలో బిల్టర్ల తరపున సలహాలు, సూచనలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. మూడు రోజులపాటు జరిగే ఈ ప్రాపర్టీలో రెరా అనుమతించిన 100కు పైగా ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి, ఐసీబీసీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, క్రెడాయ్ ప్రతినిధులు గుమ్మి రాంరెడ్డి, రామకృష్ణారావు, జైదీప్‌రెడ్డి, జగన్నాథరావు, కొత్తపల్లి రాంబాబు, బీ ప్రదీప్‌రెడ్డి, అధ్యక్షుడు పాల్గొన్నారు.

వచ్చే గురు లేదా శుక్రవారాల్లో

లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్.!

హైదరాబాద్ :వచ్చే గురు లేదా శుక్రవారం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి పరిశీలన కోసం కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం జమ్ముకశ్మీర్‌కు వెళ్లనుంది. సోమవారం నుంచి బుధవారం కేంద్ర ఎన్నికల బృందం జమ్ముకశ్మీర్‌లో పర్యటించనుంది. బుధవారం జమ్ముకశ్మీర్ పర్యటన ముగియగానే గురు లేదా శుక్రవారం ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసే అవకాశం ఉంది.ఈ ఏడాది సెప్టెంబర్‌లోగా జమ్ముకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు సూచించింది. దాంతో జమ్ముకశ్మీర్‌లో లోక్‌సభ ఎన్నికలతోపాటే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కూడా సాధ్యమో కాదో పరిశీలించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కేంద్ర ప్రభుత్వం కోరింది. ఈ నేపథ్యంలో సోమవారం నుంచి బుధవారం వరకు కేంద్ర ఎన్నికల సంఘం జమ్ముకశ్మీర్‌లో పర్యటించనుంది.ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతోనే దేశవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమల్లోకి రానుంది. కాబట్టి పార్టీలు, ప్రభుత్వాలు హామీలు ఇవ్వడంగానీ, ప్రాజెక్టులు ప్రారంభించడంగానీ ఈలోపే యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాగా జమ్ముకశ్మీర్లో చివరగా 2014లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ తర్వాత కేంద్రం జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక హెూదా కల్పించే ఆర్టికల్ 370ని రద్దుచేసింది. రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లఢఖ్ అనే రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది.

అయితే, ఆర్టికల్ 370 రద్దును సవాల్ చేస్తూ కుప్పలుతెప్పలుగా దాఖలైన పిటిషన్‌లపై సుప్రీంకోర్టు గత ఏడాది డిసెంబర్ విచారణ జరిపింది. జమ్ముకశ్మీర్‌లో 2024 సెప్టెంబర్‌లోగా అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలంటూ కేంద్ర ఎన్నికల సంఘానికి సూచించింది. కేంద్ర ప్రభుత్వ ఆర్టికల్ 370 రద్దు నిర్ణయాన్ని సర్వోన్నత న్యాయస్థానం సమర్థించింది. అదేవిధంగా సాధ్యమైనంత త్వరగా జమ్ముకశ్మీర్‌కు రాష్ట్రహెూదా కల్పించాలని కేంద్రానికి సూచించింది.

హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ ఆవిష్కరణకు ముహూర్తం ఖరారు..

ఇవీ డిటైల్స్..!

న్యూఢిల్లీ :దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్స్ ఇండియా తన ఎస్‌యూవీ క్రెటా ఎన్ లైన్ కారును ఈ నెల 11న భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఈ నేపథ్యంలో హ్యుండాయ్ డీలర్ల వద్దకు క్రెటా ఎన్ లైన్ కార్లు వచ్చి చేరుతున్నాయి. ఆసక్తి గల కస్టమర్లు రూ.25 వేలు టోకెన్ సొమ్ము చెల్లించి 2024 క్రెటా ఎన్ లైన్ బుక్ చేసుకోవచ్చు. కస్టమర్లు ఆన్‌లైన్‌లోగానీ, హ్యుండాయ్ సిగ్నేచర్ డీలర్‌షిప్‌ల వద్ద గానీ బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. 2024 హ్యుండాయ్ క్రెటా కారు ధరలు రూ.11 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి రూ.20.15 లక్షల (ఎక్స్ షోరూమ్) వరకు ధర పలుకు తాయి. అయితే, క్రెటా ఎన్ లైన్ కార్ల ధరలు సుమారు రూ.19-20 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతాయని భావిస్తున్నారు.డబ్ల్యూఆర్‌సీ కార్ల స్ఫూర్తితో క్రెటా ఎన్ లైన్ డిజైన్ చేసినట్లు హ్యుండాయ్ తెలిపింది. ఎన్ లైన్ ఎంబ్లమ్‌తోపాటు న్యూ స్పోర్టీ ఫ్రంట్ గ్రిల్లె, రెడ్ అసెంట్స్‌తోపాటు అగ్రెస్సివ్ ఫ్రంట్ బంపర్, న్యూ సైడ్ స్కర్ట్స్, ఎన్ లైన్ బ్యాడ్జింగ్‌తోపాటు 18-అంగుళాల డైమండ్ కట్ అల్లాయ్ వీల్స్, రెడ్ ఫ్రంట్ బ్రేక్ కాలిపర్స్ జత చేశారు.

స్పోర్టీ డిజైన్‌తో రేర్‌లో ట్విన్ టిప్ ఎగ్జాస్ట్, స్టాండర్డ్ క్రెటా కంటే స్పోర్టియర్‌గా, రాస్పియర్‌గా ఉంటుంది. హ్యాండిల్ బెటర్ కోసం సస్పెన్షన్ సెటప్ ఉంటుంది.42 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్లు, 70కి పైగా అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లతో హ్యుం డాయ్ క్రెటా ఎన్ లైన్ వస్తున్నది. హిల్ అసిస్ట్ కంట్రోల్, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఆటో హోల్డ్, ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, 6-ఎయిర్ బ్యాగ్స్, 360-డిగ్రీ పార్కింగ్ కెమెరా తదితర ఫీచర్లు ఉంటాయి. హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ కారు 1.5 లీటర్ల టర్బో చార్జ్‌డ్ పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ ఇంజిన్ 5500 ఆర్పీఎం వద్ద గరిష్టంగా 158 బీహెచ్‌పీ విద్యుత్, 1500-3500 ఆర్పీఎం వద్ద 253 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఇంజిన్ గేర్‌బాక్స్ 6-స్పీడ్ యూనిట్ లేదా 7-స్పీడ్ డ్యుయల్ క్లచ్ యూనిట్ ఉంటుంది. ఇప్పటికైతే క్రెటా ఎన్ లైన్ ఇంజిన్ 7-స్పీడ్ డీసీటీతో వస్తున్నది.హ్యుండాయ్ క్రెటా ఎన్ లైన్ ఇంటీరియర్ డిజైన్ మరింత స్పోర్టీ టచెస్ కలిగి ఉంటుంది. త్రీ-స్పోక్ స్టీరింగ్ వీల్ అండ్ గేర్ లివర్ విత్ లెదర్ రాప్డ్ రెడ్ స్టిచింగ్ ఉంటుంది. ఎంపిక చేసిన ఎన్-లైన్ వర్షన్లలో మాత్రమే న్యూ గేర్ లివర్ అమరుస్తారు. ఇంటీరియర్ సెటప్ బ్లాక్ అండ్ రెడ్ థీమ్‌తో ఫినిష్ చేశారు. డాష్ బోర్డు సైతం రెడ్ బెజెల్‌తోపాటు ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ ఉంటుందని భావిస్తున్నారు.

ఎక్స్ టీవీ యాప్‌ను తీసుకురాబోతున్న ఎలాన్ మస్క్..!

యూట్యూబ్‌కి పోటీగా..!

న్యూఢిల్లీ :ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ శనివారం కీలక ప్రకటన చేశారు. త్వరలో ఎక్స్ టీవీ యాప్‌ను లాంచ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. గతంలో ట్విట్టర్ పేరును ఎక్స్‌గా మార్చిన విషయం తెలిసిందే. అమెజాన్, శాంసంగ్ యూజర్లు ఎక్కువ నిడివి ఉన్న వీడియోలు చూసేందుకు వీలుగా ఈ యాప్‌ను లాంచ్ చేయబోతున్నట్లుగా మస్క్ వెల్లడించారు. ఓ సోషల్‌మీడియా యాజర్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు.ఎలాన్ మస్క్ టీవీ యాప్ రెండు కంపెనీలతో భాగస్వామ్యం కలిగి ఉన్నది. ఎలాన్ మస్క్ తీసుకురాబోయే ఎక్స్ టీవీ యాప్ య్యూటూబ్‌తో పోటీ పడనుందని భావిస్తున్నారు. ఎక్స్ టీవీ యాప్ వచ్చేవారం విడుదలవనున్నది. ఈ యాప్ యూట్యూబ్‌ను పోలి ఉండనున్నది. ఎలోన్ మస్క్ ఎక్స్ యాప్‌కు చెందిన వీడియోలను టీవీ యాప్ ద్వారా టీవీకి పంపాలని యోచిస్తున్నారు. ఇదిలా ఉండగా.. ఎలాన్ మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన నాటి నుంచి సమూలంగా మార్పులను చేస్తూ వస్తున్నారు. ట్విట్టర్‌ను ఎక్స్‌గా మార్చారు.

అలాగే, ఎక్స్‌ను ప్రస్తుతం ఎవ్రీథింగ్ యాప్‌గా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఫోన్ నంబర్‌తో సంబంధం లేకుండా ఎక్స్ నుంచి నేరుగా ఆడియో, వీడియో కాల్స్ చేసుకునే ఫీచర్‌ను సైతం అందుబాటులోకి తీసుకువచ్చారు.కొద్దిరోజుల కింద న్యూస్ ఛానెల్‌కు చెందిన ప్రముఖ యాంకర్‌తో ఒప్పందం చేసుకున్నారు. యూట్యూబ్‌కి పోటీగా ఎలాన్ మస్క్ ఎక్స్ టీవీ యాప్‌ను విడుదల చేయనుండగా.. అయితే, తీవ్రమైన పోటీని ఎదుర్కోవాల్సి రానున్నది.



ప్రపంచవ్యాప్తంగా అన్ని స్మార్ట్ డివైజెస్‌లో యూట్యూబ్ డిఫాల్ట్‌గా వస్తున్నది.

భారీగా పెరగనున్న బ్యాంక్ ఉద్యోగుల వేతనాలు..

ఎంతంటే?

న్యూఢిల్లీ : బ్యాంక్ ఉద్యోగుల వేతనాలు భారీగా పెరగనున్నాయి. వార్షిక జీతాన్ని 17 శాతం పెంచే ప్రతిపాదనకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్లు శుక్రవారం ఒక అంగీకారానికి వచ్చాయి. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లోని 8 లక్షల మంది ఉద్యోగులకు ప్రయోజనం కల్పించే ఈ పెంపుతో బ్యాంక్‌లపై ఏడాదికి రూ. 8,284 కోట్ల భారం పడుతుంది. 2022 నవంబర్ నుంచి అమలయ్యేలా ఈ పెంపుదల ఉంటుందని ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ వెల్లడించింది. వివరాలు:కొత్త వేతన ఒప్పందం ప్రకారం 8088 పాయింట్ల డీఏను, ఆపై వచ్చినదానిని విలీనపర్చిన తర్వాత కొత్త పే స్కేల్స్‌ను నిర్ణయించారు. -మహిళా ఉద్యోగులందరూ మెడికల్ సర్టిఫికేట్ సమర్పించాల్సిన అవసరం లేకుండానే నెలకు ఒక రోజు సిక్ లీవ్ తీసుకోవచ్చు.రిటైర్‌మెంట్ లేదా సర్వీసులో ఉండగా మరణిస్తే ఆ సమయానికి 255 రోజుల వరకూ ప్రివిలేజ్ లీవ్‌లను నగదుగా తీసుకోవచ్చు.రిటైర్డ్ ఉద్యోగులకు ఇస్తున్న పెన్షన్/ఫ్యామిలీ పెన్షన్‌కు అదనంగా మంత్లీ ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని చెల్లిస్తారు.ఐదు రోజులే పనిఅలాగే శనివారాలన్నింటికీ సెలవులుగా గుర్తించేందుకు అంగీకరించినట్టు తెలిపింది. అయితే 5 రోజుల పనిదినాలపై ప్రభుత్వ అంగీకారం కోసం చూస్తున్నట్టు పేర్కొంది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పనిగంటల సవరణ ఉంటుందని కాన్ఫడరేషన్ వివరించింది. వేతన ఒప్పందంపై పీఎస్‌యూ బ్యాంక్ యాజమాన్యాల అసోసియేషన్ ఐబీఏ, ఉద్యోగుల యూనియన్లు యూఎఫ్‌బీయూ, ఏఐబీవోఏ, ఏఐబీఏఎస్ఎం, బీకేఎస్ఎంలు సంతకాలు చేసినట్టు ఐబీఏ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ మెహతా ట్వీట్ చేశారు.

క్రైం బ్రాంచ్‌లో వైద్యురాలి మృతదేహం..

సూసైడ్ నోట్‌లో పోలీస్ అధికారి పేరు

అహ్మదాబాద్ : పోలీస్ క్రైం బ్రాంచ్ కార్యాలయంలో ఒక వైద్యురాలి మృతదేహాన్ని గుర్తించారు. ఆమె ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుసుకున్నారు. లేడీ డాక్టర్ సూసైడ్ నోట్‌లో ఒక పోలీస్ అధికారి పేరు ఉందని పోలీసులు వెల్లడించారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. బుధవారం అహ్మదాబాద్ క్రైమ్ బ్రాంచ్ కార్యాలయంలోని బెంచ్‌పై ఒక మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. సమీపంలో సిరంజ్‌లు ఉండటంతో విష ఇంజక్షన్ ద్వారా ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానించారు. మృతురాలిని డాక్టర్ వైశాలి జోషిగా గుర్తించారు. పీజీ రెసిడెంట్ డాక్టర్ అయిన ఆమె అహ్మదాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్నట్లు తెలుసుకున్నారు.

చిన్నమొత్తాలపై వడ్డీ యథాతథం..

లఎలాంటి మార్పులు లేవన్న కేంద్రం

న్యూఢిల్లీ : చిన్నమొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను శుక్రవారం కేంద్ర ప్రభుత్వం యథాతథంగానే ఉంచాలని నిర్ణయించింది. ఏప్రిల్ 1తో మొదలయ్యే త్రైమాసికానికిగాను ఆయా స్కీములపై వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు ఉండబోవని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. దీంతో జూన్ 30 వరకు వడ్డీరేట్లు ఎక్కడివక్కడే ఉండనున్నాయి. కాగా, ప్రస్తుతం సుకన్య సమృద్ధి స్కీం వడ్డీరేటు 8.2 శాతంగా ఉన్నది. అలాగే మూడేండ్ల టర్మ్ డిపాజిట్‌పై వడ్డీరేటు 7.1 శాతం.ఇక ఎంతో ప్రజాదరణ కలిగిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పీపీఎఫ్)పై 7.1 శాతం, సేవింగ్స్ డిపాజిట్లకు 4 శాతం చొప్పున వడ్డీరేట్లు చెల్లిస్తున్నారు. కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)కు 7.5 శాతంగా, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్‌సీ)పై 7.7 శాతంగా వడ్డీరేట్లున్నాయి. మంత్లీ ఇన్‌కమ్ స్కీం వడ్డీరేటు 7.4 శాతం. ఎక్కువగా పోస్టాఫీసుల ద్వారా నడుస్తున్న ఈ చిన్నమొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్ర ప్రభుత్వం ప్రతీ మూడు నెలలకోసారి సమీక్షిస్తుందన్న విషయం తెలిసిందే.

ఇన్ఫోసిస్‌లో సుధా మూర్తి వాటా 5,600 కోట్లు

న్యూఢిల్లీ : తాజాగా రాజ్యసభకు నామినేట్ అయిన సుధా మూర్తికి ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్‌లో రూ.5,600 కోట్ల విలువైన 0.83 శాతం వాటా ఉన్నది. ఇన్ఫీ సహ వ్యవస్థాపకుడు ఎన్ఆర్ నారాయణ మూర్తి సతీమణి సుధా మూర్తి దాతృత్వ కార్యక్రమాలు నిర్వహిస్తూ, వివిధ అంశాలపై పలు పుస్తకాలు సైతం రాశారు. మూర్తి ట్రస్ట్‌కు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. బీఎస్ఈకి ఇన్ఫోసిస్ సమర్పించిన షేర్‌హోల్డింగ్ వివరాల ప్రకారం సుధా మూర్తికి కంపెనీలో 3.45 కోట్ల షేర్లు ఉన్నాయి.గురువారంనాటి ఇన్ఫోసిస్ షేరు ముగింపు ధర రూ.1,695 మేరకు వాటి విలువ రూ.5,586.66 కోట్లు. నారాయణ మూర్తికి రూ.2,691 కోట్ల విలువైన 1.66 కోట్ల ఈక్విటీ షేర్లు ఉన్నాయి. మూర్తి దంపతుల కుమార్తె, బ్రిటన్ ప్రధాని రిషిసునక్ సతీమణి అక్షతా మూర్తికి ఇన్ఫోసిస్‌లో 1.07 శాతం వాటా (3.9 కోట్ల షేర్లు), కుమారుడు రోహన్ మూర్తికి 1.67 శాతం వాటా (6.08 కోట్ల షేర్లు) ఉన్నది.

కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌కు జెడ్ కేటగిరి భద్రత..!

న్యూఢిల్లీ : వచ్చే లోక్‌సభ ఎన్నికలకు ముందు హోం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అప్నాదళ్ (ఎస్) నేత, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్‌కు జెడ్ కేటగిరీ భద్రత కల్పించినట్లు తెలుస్తున్నది. అంతకుముందు ఆమెకు వై కేటగిరీ భద్రత ఉండేది. ప్రస్తుతం హోం మంత్రిత్వ శాఖ ఆమె భద్రతను జెడ్ కేటగిరీకి పెంచింది.

జెడ్ కేటగిరీలో 22 మంది సిబ్బంది ఉంటారు. ఇందులో నలుగురు నుంచి ఆరుగురు ఎన్ఎస్‌జీ కమాండోలు, పోలీసులు ఉంటారు. ఈ భద్రతను ఢిల్లీ పోలీసులు, ఐటీబీపీ, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని కేటాయిస్తారు. భద్రతను పెంచుతూ హోం మంత్రిత్వ శాఖ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అయితే, అనుప్రియ పటేల్ భద్రత పెంపుపై ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటించలేదు.

అరుణాచల్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా..

అరుణాచల్ ప్రదేశ్ :అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నబామ్ టుకీ రాజీనామా చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసి బీజేపీలో చేరడంతో.. అందుకు నైతిక బాధ్యత వహిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి తప్పుకుంటున్నట్లు నబామ్ టుకీ తెలిపారు.ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను ఆలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి పంపించారు. బీజేపీలో చేరిన ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను పార్టీ మారకుండా నిలువరించలేకపోయినందుకు నైతిక బాధ్యత వహిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నబామ్ టుకీ రాజీనామా చేశారని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గ్యామార్ తానా చెప్పారు.ఈ నెల మొదట్లో సీనియర్ ఎమ్మెల్యే, అరుణాచల్ కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత లోంబో తాయెంగ్ బీజేపీలో చేరారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన ఈస్ట్ సియాంగ్ జిల్లాలోని మెబో నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతకుముందు అంటే ఫిబ్రవరిలో నినాంగ్ ఎరింగ్, వాంగ్లిన్ లోవాంగ్‌డాంగ్ కూడా కాంగ్రెస్‌ను వీడి బీజేపీలో చేరారు.

పాకిస్థాన్ 14వ అధ్యక్షుడిగా ఆసిఫ్ అలీ జర్దారీ

న్యూఢిల్లీ : పాకిస్థాన్ దేశానికి 14వ అధ్యక్షుడిగా పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ సహ వ్యవస్థాపకుడు ఆసిఫ్ అలీ జర్దారీ ఎన్నికయ్యారు. జర్దారీ పాకిస్థాన్ అధ్యక్షుడిగా ఎంపిక కావడం ఇది రెండోసారి. పీపీపీ, పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ సంయుక్తంగా పాకి స్థాన్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. అధికార కూటమి తరఫున 68 ఏళ్ల ఆసిఫ్ అలీ జర్దారీ అధ్యక్ష పదవికి బరిలో నిలిచారు.జర్దారీ ప్రత్యర్థిగా సున్నీ ఇత్తేహద్ కౌన్సిల్ పార్టీకి చెందిన 75 ఏళ్ల మహ్మద్ ఖాన్ అచక్‌జాయ్ అధ్యక్ష పద వికి పోటీపడ్డారు.

రైల్లో సీటు కోసం గొడవ.. వ్యక్తి కాలర్ పట్టుకొని దుర్భాషలాడిన తల్లీకూతుళ్లు..

న్యూఢిల్లీ:రైలు ప్రయాణం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం ఎంతో సౌకర్యవంతంగా ప్రయాణించే వెసులుబాటు ఒక్క రైల్లో మాత్రమే ఉంటుంది. అయితే, రద్దీ కూడా అదే స్థాయిలో ఉంటుంది. ధర తక్కువగా ఉండటంతో తక్కువ దూరానికి సైతం చాలా మంది రైలు సర్వీసులనే అనుసరిస్తుంటారు. దీంతో ప్రయాణికుల మధ్య చిన్నచిన్న గొడవలు చోటు చేసుకుంటుంటాయి.తాజాగా తల్లీ కుమార్తె సీటుకోసం ఓ వ్యక్తితో గొడవ పడుతున్న వీడియో ఇప్పుడు నెట్టింట హల్‌చల్ చేస్తోంది. రైల్లో పై సీట్లో కూర్చున్న వ్యక్తితో ఆ తల్లీ కూతుళ్లు గొడవకు దిగారు. అతడి కాలర్ పట్టుకొని దుర్భాషలాడారు.

డెహ్రాడూన్-గోరఖ్‌పూర్ ట్రైన్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. అక్కడే ఉన్న కొందరు ప్రయాణికులు ఈ గొడవను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయగా.. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

అకస్మాత్తుగా ఎత్తు కోల్పోయిన విమానం.. 50 మంది ప్రయాణికులకు గాయాలు

సిడ్నీ: ఆకాశంలో ఎగురుతున్న విమానం అకస్మాత్తుగా ఎత్తు కోల్పోయింది. విమానంలోని ప్రయాణికులు చెల్లాచెదురుగా పడ్డారు. సుమారు 50 మంది గాయపడ్డారు. పరిస్థితి సీరియస్‌గా ఉన్న పది మందిని అనంతరం హాస్పిటల్‌లో అడ్మిట్ చేశారు. సోమవారం చిలీ దేశానికి చెందిన ఎయిర్‌లైన్ సంస్థ లాటమ్ విమానం ఆస్ట్రేలియాలోని సిడ్నీ నుంచి న్యూజిల్యాండ్‌లోని ఆక్లాండ్‌కు బయలుదేరింది. గాలిలో ఎగురుతున్న విమానం ఉన్నట్టుండి ఎత్తు కోల్పోయింది. దీంతో భారీగా కుదుపులకు గురైంది. విమానంలోని ప్రయాణికులు, సిబ్బంది తమ సీట్ల నుంచి ఎగిరిపడ్డారు. కొందరు విమానం రూఫ్‌కు గుద్దుకున్నారు. ఈ సంఘటనలో సుమారు 50 మంది ప్రయాణికులు గాయపడ్డారు.కాగా, ఆ విమానం సోమవారం సాయంత్రం ఆక్లాండ్ ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. తీవ్రంగా గాయపడి పరిస్థితి సీరియస్‌గా ఉన్న ఏడుగురు ప్రయాణికులు, ముగ్గురు సిబ్బందిని వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. విమానం ఫ్లోర్‌లో రక్తం మరకలు కనిపించాయని, తాము చాలా భయాందోళన చెందామని కొందరు ప్రయాణికులు తెలిపారు. మరోవైపు సాంకేతిక సమస్య వల్ల విమానం ఎత్తు కోల్పోయి భారీ కుదుపులకు గురైందని లాటమ్ ఎయిర్‌లైన్స్ పేర్కొంది.

తాబేలు మాంసం తిని 9 మంది దుర్మరణం.. 78 మందికి అస్వస్థత

న్యూఢిల్లీ:తాబేళ్లను చాలా మంది ఐశ్వర్యానికి ప్రతీకగా భావిస్తారు. ఇంట్లో ఒక తాబేలును పెంచితే సిరి సంపదలు కలిసొస్తాయని నమ్ముతారు. వాళ్లు అంత పవిత్రంగా చూసే తాబేళ్లను కొంత మంది మాత్రం ఆహారంగా తీసుకుం టుంటారు. అయితే ఇటీవల తాబేలు మాంసం తిని 9 మంది దుర్మరణం పాలైన విషాద ఘ టన ఆఫ్రికా దేశమైన టాంజానియాలోని జాంజిబార్‌లో చోటుచేసుకుంది. మరో 78 మంది అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలయ్యారు.తూర్పు ఆఫ్రికా దేశం టాంజానియాలో సాధారణంగా సముద్ర తాబేళ్లను తింటుంటారు. ఇక్కడ లభించే సముద్ర తాబేళ్ల మాంసానికి మాంచి డిమా ండ్ కూడా ఉంటుంది. చుట్టుపక్కల దేశాల వాళ్లు కూడా తాబేలు మాంసం కోసం టాం జానియా వెళ్తుంటారు. పలు రకాల ఫ్లేవర్లలో టేస్టీటేస్టీ తాబేలు మాంసాన్ని ఇక్కడ అమ్ము తుంటారు. ఈ క్రమంలో ఒక షాకింగ్ ఘటన చోటు చేసుకుంది.సముద్ర తాబేలు మాంసం తిని 9 మంది మరణించారు. మరో 78 మంది ఆస్పత్రి పాలయ్యారు. ఈ షాకింగ్ ఘటనతో ఒక్కసారిగా తూర్పు ఆఫ్రికా ఉలిక్కిపడింది.

అస్వస్థతకు గురైన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. కాగా, ఈ ఘటనకు కారణం ఏమై ఉంటుందనే దానిపై దర్యాప్తు జరుగుతోంది. ఇదిలావుంటే తాబేలులో కిలోనిటాక్సియం అనే పదార్థం ఉంటుందని, దానివల్ల ఫుడ్ పాయిజనింగ్ జరిగి ఈ విషాదం చోటుచేసుకుని ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.

వనం వీడి జనంలోకి జింక.. డీర్ పార్క్‌కు తరలించిన అధికారులు

రాజన్న సిరిసిల్ల : వనం వీడి ఓ జింక జనారణ్యంలోకి ప్రవేశించింది. వీధి కుక్కలు తరిమేయడంతో ఓ జింక ప్రాణ భయంతో ఓ ఇంట్లో దూరింది. వివరాల్లోకి వెళ్తే.. గంభీరావుపేటమండల కేంద్రంలోని దోసలగూడెం కాలనీ రాగుల కిషన్ ఇంట్లోకి సోమవారం ఉదయం అనూహ్యంగా జింక పరిగెత్తుతూ వచ్చి చేరింది. వీధి కుక్కలు వెంబడిస్తుండగా కాలనీ వాసులు అందరూ చూస్తుండగానే ప్రాణ రక్షణ కోసం వారి ఇంట్లోకి వచ్చి చేరింది.అప్పటికే జింక నోటి నుంచి రక్తస్రావం కావడంతో పాటు వెన్నుపై గాయాలు ఉన్నాయి. వారి ఇంట్లో నుంచి జింక బయటకు పారిపోకుండా గేటు, తలుపులు మూసి యజమానులు కాపలా కాశారు. స్థానికుల సమాచారం మేరకు ఎస్ఐ రామ్మోహన్ అక్కడికి చేరుకొని ఫారెస్ట్ అధికారులకు తెలియజేశారు. ఇంట్లో బంధించిన జింకను ఎస్ఐ రామ్మోహన్ సమక్షంలో స్థానికులు ఫారెస్ట్ సెక్షన్ అధికారి మంజులకు అప్పగించారు. తీవ్ర గాయాలైన జింకకు చికిత్స చేసిన అనంతరం కరీంనగర్ డీర్ పార్కు తరలిస్తామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

కుమార్తె గొంతు కోసి చంపిన ప్రొఫెసర్.. ఆ తర్వాత ఆత్మహత్య

చండీగఢ్: యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయిన వ్యక్తి తన కుమార్తె గొంతు కోసి హత్య చేశాడు. ఆ తర్వాత అతడు కూడా గొంతు కోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. యూనివర్సిటీలోని ఆ ప్రొఫెసర్ ఆఫీస్‌లో ఇద్దరి మృతదేహాలను భార్య గుర్తించింది. హర్యానాలోని హిసార్ జి ల్లాలో ఈ సంఘటన జరిగింది. 35 ఏళ్ల సం దీప్ గోయల్ 2016 నుంచి హిసార్‌లోని లాలా లజపత్ రాయ్ యూనివర్సిటీ ఆఫ్ వెటర్నరీ అండ్ యానిమల్ సైన్సెస్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్నాడు.

ఎట్టి పరిస్థితుల్లో 'చింద్వారా'ను వీడబోం.. స్పష్టం చేసిన కమల్‌నాథ్

మధ్యప్రదేశ్ : మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత కమల్ నాథ్‌తమ కంచుకోట అయిన చింద్వారా లోక్‌సభ నియోజకవర్గాన్ని ఎట్టి పరిస్థితుల్లో వీడబోమని స్పష్టంచేశారు. కమల్‌నాథ్ కుమారుడు నకుల్‌నాథ్ ఈసారి చింద్వారా నుంచి కాకుండా జబల్‌పూర్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతుండటంతో ఇవాళ ఆయన స్పష్టత ఇచ్చారు.తన కుమారుడు నకుల్ జబల్ పూర్ నుంచి పోటీ చేయాలని అనుకోవడం లేదని, చింద్వారా తను పోటీ చేస్తాడని కమల్‌నాథ్ చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో అయినా చింద్వారాను తాము వదిలిపెట్టబోమని స్పష్టంచేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి బీజేపీలో చేరిన నేతలు తమ అభీష్టం మేరకే పార్టీ మారారని కమల్‌నాథ్ మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.కాగా, చింద్వారా లోక్‌సభ నియోజకవర్గం కమల్‌నాథ్‌కు కంచుకోట. 1980 నుంచి తొమ్మిదిసార్లు ఆయన లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆయన కుమారుడు నకుల్ నాథ్ ఒకసారి గెలిచారు. 1980, 1984, 1989, 1991, 1998, 1999, 2004, 2009, 2014లో కమల్ నాథ్ గెలుపొందారు. 1997లో ఒకసారి మాత్రమే కమల్ నాథ్ ఓడిపోయారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం సుందర్ లాల్ పాట్వా చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు.2019లో కమల్ నాథ్ కుమారుడు నకుల్ నాథ్ బరిలోకి దిగారు. 37,536 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఈ సారి కూడా తాను చింద్వారా నుంచి బరిలోకి దిగుతానని నకుల్ నాథ్ ప్రకటించారు. ఇంతలో అతను జబల్‌పూర్ నుంచి బరిలో దిగాలనుకుంటున్నాడని రూమర్స్ రావడంతో కమల్ నాథ్

కరీంనగర్ వేదికగా పార్లమెంట్ ఎన్నికల కదనరంగంలోకి కేసీఆర్

: వినోద్ కుమార్

కరీంనగర్ : కరీంనగర్ వేదికగా జరగబోయే బీఆర్ఎస్ కదనభేరికి భారీగా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తరలిరావాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నెల 12న సాయంత్రం 4 గంటల సమయంలో ఎస్ఆర్ఆర్ మైదానం నుంచి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రారంభిస్తారని ఆయన తెలిపారు. కదనభేరి బహిరంగ సభ వేదిక నుంచి వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు.పార్లమెంట్‌లో తెలంగాణ గొంతు వినిపించాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లే.. గత పదేండ్లలో కేంద్రంపై పోరాటం చేసి తెలంగాణ హక్కులను సాధించుకున్నాం. ఇది తెలంగాణ ప్రజలకు తెలుసు. ఢిల్లీలో బీజేపీ, తెలంగాణలో కాంగ్రెస్ ఉంది. మరి బీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు అని కొందరు ప్రశ్నిస్తున్నారు. వారికి ధీటుగా సమాధానం కేసీఆర్ చెప్తారు. ఎందుకంటే గులాబీ జెండా ఎంపీలు పార్లమెంట్‌లో తమ గళాన్ని విప్పి ఎన్నో సాధించుకున్నారు. ఇప్పుడు మరింత అవశ్యకత ఉన్నది. తెలంగాణ స్పృహ, సోయి ఉండాల్సిన ఎంపీలు ఢిల్లీలో ఉండాల్సిన అవసరం ఉందని వినోద్ కుమార్ తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు దాటింది. మేడిగడ్డలో మూడు పిల్లర్లు కుంగి.. మూడు నెలలు గడుస్తున్నా.. ఇంకా పనులు మొదలు పెట్టలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండా గెలిచి ఉంటే, కేసీఆర్ సీఎం అయి ఉంటే.. మేడిగడ్డలో కుంగిన పిల్లర్ల వద్ద పనులు మొదలు పెట్టి.. పూర్తి చేసేవారు. మిడ్ మానేరు, ఎల్ఎండీ నింపుకుని పంట పొలాలకు నీళ్లు ఇచ్చేవాళ్లం. తెలంగాణ గుండెతోని ఆలోచిస్తేనే తెలంగాణ సమస్యలు అర్థమవుతాయి. ప్రజలకు ఏది అత్యవసరం అనేది ఆలోచించాలి. పంట పొలాలు ఎడిపోతుంటే రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. కొంతమంది రైతులు ఎండిపోతున్న పంటకు నిప్పు పెడుతున్నారని తెలిసింది. ఏడుపు వస్తున్నది. ఎందుకు ఈ తెలంగాణకు గోస. కేసీఆర్ ఉంటే అడ్డు పడైనా నీళ్లు తీసుకోచ్చేవారని రైతులు అంటున్నారని వినోద్ కుమార్ తెలిపారు.వంద రోజుల పరిపాలనలో సాగునీరు ఇవ్వలేకపోయింది కాంగ్రెస్ ప్రభుత్వం. రైతుబంధు రైతుకు అవసరం ఉన్నప్పుడు ఇవ్వాలి. మరి రైతులకు రైతుబంధు పంపిణీలో, నీళ్ల పంపకాల్లో ఇబ్బంది పెడుతున్నారు. ఈ విషయాలపై రేపు కేసీఆర్ బహిరంగ సభలో ప్రస్తావిస్తారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి.. తెలంగాణ గొంతు వినిపించాలి. రేపటి సభకు సిరిసిల్ల, హుస్నాబాద్, మానకొండూరు, వేములవాడ, చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను దిగ్విజయం చేయాలని వినోద్ కుమార్ పిలుపునిచ్చారు.

రెండో విడత దళితబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి.. గన్‌పార్కు వద్ద లబ్ధిదారుల ధర్నా

హైదరాబాద్ : రాష్ట్రంలో రెండో విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి గ్రౌండింగ్ అయిన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని గన్ పార్క్ వద్ద రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా కోగిల మహేష్, సమ్మయ్య మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావస్తున్న రెండో విడత దళిత బంధు నిధులు జమ చేయకపోవడం దారుణమన్నారు. ఈ నెల 12వ తేదీన జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో జిల్లా కలెక్టర్ల అకౌంట్‌లో ఉన్నటువంటి డబ్బులను రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి వారికి న్యాయం చేయాలన్నారు. వివిధ దశలలో శాంతియుత మార్గాల ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతోనే గన్ పార్క్ వద్ద ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

రేపటి కేబినెట్‌లో స్పష్టమైన ప్రకటన చేసి అలాగే దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఏ సంక్షేమ పథకానికైనా చట్టరూపం తీసుకువచ్చేలా నూతన ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే పార్లమెంటు ఎన్నికలే ఎజెండాగా దళిత బంధు లబ్ధిదారులందరూ కార్యాచరణను సిద్ధం చేసుకోవాల్సి వస్తుందని వారు తెలిపారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం వర్గానికి 100 మంది దళిత బంధు లబ్ధిదారులు నామినేషన్ వేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు కోఆర్డినేటర్ మడికొండ రమేష్, కావేరి చిన్ని కృష్ణ, రాష్ట్ర నాయకులు బోనగిరి శ్రీనివాస్, బాలనర్సు, ఎలకంటి దేవయ్య దర్శనాల సంజీవ, ఏకు కార్తీక్, కోట ప్రమోద్, రాంబాబు, బియ్యం శ్రీను, జన్నారపు శ్రీనివాస్, ఆరెందుల కుమార్, తోగరు అశోక్, చంటి భద్రయ్య, జనగాం రవీందర్, కనకం రంజిత్, దేపాక శ్రీరామ్, గంగర్ల వెంకటేశ్వర్లు, పూసల నరసింహారావు, సాంబశివరావు, రూపేష్, మధు, మాఊరి వెంకన్న, కావేరి సూరయ్య, వివిధ జిల్లాల దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

2వ విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి, గ్రౌండింగ్ అయిన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలి
తెలంగాణ రాష్ట్ర దళిత బంధు సాధన ఐక్య పోరాట సమితి

మార్కెట్లోకి శాంసంగ్ గెలాక్సీ ఏ55 అండ్ గెలాక్సీ ఏ35 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!

న్యూఢిల్లీ:దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ మేజర్ శాంసంగ్ భారత్ మార్కెట్లో తన శాంసంగ్ గెలాక్సీ ఏ55 5జీ, శాంసంగ్ గెలాక్సీ ఏ35 5జీ ఫోన్లను సోమవారం ఆవిష్కరించింది. ఈ రెండు ఫోన్లు 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ తోపాటు 6.6 అంగుళాల అమోలెడ్ స్క్రీన్, 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరాలతో వస్తున్నాయి. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ వన్ యూఐ 6.1 వర్షన్‌పై ఈ ఫోన్లు పని చేస్తాయి. ఫోర్ జనరేషన్స్ ఆండ్రాయిడ్ అప్‌డేట్స్, ఐదేండ్ల పాటు సెక్యూటీ అప్ డేట్స్ అందిస్తాయి. 25 వాట్ల చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నాయి.ర్యామ్ కం స్టోరేజీ ఆప్షన్లు ఇలాశాంసంగ్ గెలాక్సీ ఏ55 5జీ ఫోన్ 8 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ,

నీటి కటకటతో ఫ్రెండ్‌కు పిల్లనివ్వడం లేదు..
సమస్య పరిష్కరించాలని రాహుల్‌కు నెటిజన్ రిక్వెస్ట్..!

కర్ణాటక: కర్ణాటక రాజధాని బెంగళూరులో నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. టెక్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా పేరొందిన నగరంలో రిజర్వాయర్లు వేసవికి ముందు ఎండిపోయాయి. ప్రస్తుతం నగరంలో తాగునీటి కటకటపై కాంగ్రెస్ సర్కారు ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పటికే ప్రజలకు నీటి వాడకం విషయంలో సూచనలు చేసింది. మరో వైపు నగర వాసులు నీటి కోసం ట్యాంకర్లను కొనుగోలు చేయాల్సి వస్తున్నది. ట్యాంకర్లు కొనుగోలు చేసేందుకు భారీగా ధరను చెల్లించాల్సి వస్తున్నది. మరో వైపు సమస్యను పరిష్కరించాలని ఓ వ్యక్తి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ట్యాగ్ చేస్తూ ఎక్స్‌లో పోస్ట్ చేశాడు.ప్రస్తుతం పోస్ట్ వైరల్‌గా మారింది. నరేంద్ర వ్యక్తి ఎక్స్(ట్విట్టర్)లో 'రాహుల్ గాంధీజీ దయచేసి బెంగళూరులో నీటి సంక్షోభాన్ని ముగించేందుకు చర్యలు తీసుకోండి. బెంగళూరులో ఐటీ ఇండస్ట్రీలో పని చేస్తున్న నా స్నేహితుడు ఇటీవల తన అనుభవాన్ని పంచుకున్నాడు. అతను పెళ్లి చేసుకునేందుకు అమ్మాయి కోసం చూస్తున్నాడు. కానీ, బెంగళూరులో నీటి సమస్య కారణంగా అతన్ని పెళ్లి చేసుకునేందుకు ముందుకురావడం లేదు' అంటూ పోస్ట్ పెట్టారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ప్రస్తుతం బెంగళూరులో నీటి కొరతపై ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు.గత మూడు నాలుగు దశాబ్దాల్లో కర్ణాటకలో ఇంత తీవ్రమైన కరువు కనిపించలేదన్నారు. గతంలో కరువు ఏర్పడిందని.. ఇంత పెద్ద సంఖ్యలో తాలూకాలను కరువు పీడిత ప్రాంతాలుగా ఎన్నడూ ప్రకటించలేదన్నారు. కావేరి నదీజలాలు సరఫరా అవుతున్నాయన్నారు. బెంగళూరులో దాదాపు 13,900 బోర్‌వెల్స్‌లో 6,900 బోర్‌వెల్‌లు పనిచేయడం చెప్పారు. పరిస్థితులు అదుపులోకి తెస్తున్నామని.. నీటి సరఫరా చేసేందుకు ట్యాంకర్లను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు.



రాజ్యాంగాన్ని మార్చాలన్న బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై స్పందించిన ఖర్గే

: అనంత్ హెగ్డేపై వేటుకు డిమాండ్

న్యూఢిల్లీ:రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీకి లోక్‌సభలో మూడింట రెండు వంతుల మెజారిటీ అందించాలని కర్నాటక బీజేపీ ఎంపీ అనంత్ కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎంపీపై చర్యలు చేపట్టాలని పాలక పార్టీని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కేంద్రంలో పాలక కాషాయ పార్టీ రాజ్యాంగాన్ని పూర్తిగా అంగీకరించలేదని, రాజ్యాంగంపై ఆ పార్టీ ఎంపీ చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు.రాజ్యాంగాన్ని బీజేపీ పూర్తిగా అంగీకరించకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రసక్తే లేదని ఓ వైపు ప్రధాని చెబుతుండగా, రాజ్యాంగాన్ని మార్చేందుకు మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరమని చెప్పాలని తమ పార్టీ సభ్యులను ఆయన కోరుతున్నారని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చడంపై సాధారణ వ్యక్తులు మాట్లాడటం లేదని, బీజేపీ ఎంపీలు, ముఖ్య నేతలే మాట్లాడుతున్నారని ఆరోపించారు.పార్టీ విధానాలకు వ్యతిరేకంగా అనంత్ కుమార్ హెగ్డే మాట్లాడితే తక్షణమే ఆయనను పార్టీ నుంచి బహిష్కరించాలని ఖర్గే బీజేపీని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పట్ల బీజేపీకి విశ్వాసం ఉంటే అలాంటి వ్యక్తులను పార్టీ నుంచి తొలగించాలని, వారికి ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్లు నిరాకరించాలని ఖర్గే కోరారు. రాజ్యాంగాన్ని పరిరక్షించడం గురించి మాట్లాడే మోదీ తమ పార్టీ నేతలు చేసే అలాంటి వ్యాఖ్యల పట్ల మాత్రం మౌనం దాల్చుతారని కాంగ్రెస్ చీఫ్ మండిపడ్డారు.

దక్షిణ అమెరికాలో 1200 ఏళ్ల నాటి పురాతన సమాధి..
భారీగా నిధులు వెలుగులోకి

న్యూఢిల్లీ:దక్షిణ అమెరికాలోని పనామా సిటీలో పురాతన నాగరికతకు చెందిన ఆనవాళ్లు బయటపడ్డాయి. సుమారు 12 శతాబ్దాల నాటి సమాధిని తవ్వుతుండగా భారీ ఎత్తున బంగారం, విలువైన వస్తువులు బయటపడ్డాయి. దాంతో శాస్త్రవేత్తలే షాక్‌కి గురయ్యారు. పనామా సిటీకి సుమారు 110 మైళ్ల దూరంలోగల ఎల్‌కానో ఆర్కియాలాజికల్ పార్క్ వద్ద తవ్వకాలు జరుపుతుండగా ఈ నిధి వెలుగులోకి వచ్చింది.తాజాగా బయటపడ్డ ఈ భారీ సమాధిలో పెద్దఎత్తున బంగారు నిధితోపాటు చాలా మృతదేహాల అవశేషాలు కూడా ఉన్నాయి. ఇది అమెరికాలోకి యూరోపియన్‌ల రాకకు ముందు జీవించిన స్థానిక తెగల జీవితాలను గురించి తెలియజేస్తోంది. ఈ సమాధి ఒక ముఖ్యమైన చారిత్రక సాంస్కృతిని ఆవిష్కరిస్తుందని చెప్పొచ్చు. ఆ సమాధిలో బంగారు శాలువా, బెల్టులు, ఆభరణాలు, తిమిగలం పళ్లతో చేసిన చెవి పోగులు, విలువైన వస్తువులు ఉన్నాయని పురావస్తు శాఖ డైరెక్టర్ డాక్టర్ జూలియా మాయో వెల్లడించారు.సమాధిలో సుమారు 32 మృతదేహాల అవశేషాలను గుర్తించినట్లు మాయో తెలిపారు. ఆ సమాధి కోకల్ సంస్కృతికి చెందిన ఉన్నత వర్గం ప్రభువుదిగా పురావస్తు శాఖ పరిశోధకులు భావిస్తున్నారు. నాటి ఆచారం ప్రకారం.. ఉన్నత వర్గం ప్రభువు మరణిస్తే ఇలా ఈ 32 మందిని బలిచ్చి, విలువైన వస్తువులు, ఆభరణాలు పాతిపెట్టి ఉంటారని వారు అనుమానిస్తున్నారు. అయితే ఆ వ్యక్తుల సంఖ్య కచ్చితంగా ఎంత అనే దానిపై మాయో చెప్పారు.

కేంద్రం సంచలన నిర్ణయం..!

సీసీఏ అమలుకు విధివిధానాలను ప్రకటించనున్న హోంశాఖ..!

న్యూఢిల్లీ:త్వరలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగనున్నది. మరో వైపు కేంద్రం సంచలన నిర్ణయం తీసుకునేందుకు సిద్ధమైంది. మరోసారి పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేందుకు రంగం సిద్ధం చేసింది. సీఏఏ అమలుకు సంబంధించి విధివిధానాలను సోమవారం విడుదలయ్యే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. నేటి రాత్రిలోగా హోంమంత్రిత్వ శాఖ సీఏఏ విధివిధానాలను నోటిఫై చేయనున్నట్లు తెలుస్తున్నది. ఇందు కోసం ప్రత్యేకంగా పోర్టల్‌ను సైతం సిద్ధం చేసిందని.. ఇందులో పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకునే వీలుంటుందని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.పౌరసత్వ సవరణ చట్టాన్ని అమలు చేసేందుకు సంబంధించిన అన్ని లాంఛనాలను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పూర్తి చేసింది. మూడు దేశాలకు చెందిర ఆరు ముస్లిమేతర వలస వర్గాలకు పౌరసత్వం కల్పించనున్నట్లు తెలుస్తున్నది. ఇటీవల పౌరసత్వ సవరణ చట్టం–2019కి సంబంధించిన నిబంధనలు రూపొందించేందుకు లోక్‌సభలో సబార్డినేట్ లెజిస్లేషన్‌పై పార్లమెంటరీ కమిటీ నుంచి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ గడువు పొడిగింపునకు అనుమతి లభించింది.పౌరసత్వ సవరణ చట్టం నిబంధనల ప్రకారం.. పాక్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన ముస్లింమేతర వలసదారులు భారత పౌరసత్వం పొందేందుకు మార్గం సులభతరమవనున్నది.

INDIA WANTS
CAA
संविधान सम्मान मंच

ఇచ్చిన హామీలు అన్నింటిని అమలు చేస్తాం
: మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : మేము నాయకులం కాదు సేవకులమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ ప్రజా దీవెన సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు అమలు చేసిందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యాన్ని కాంక్షిస్తూ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని పేర్కొన్నారు. గతంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన గ్యారంటీలను తప్పకుండా నెరవేర్చుతామని తెలిపారు.

సీఏఏ రూల్స్‌ను ఇవాళ నోటిఫై చేయనున్న కేంద్ర సర్కారు!

న్యూఢిల్లీ: కేంద్ర హోంశాఖ ఇవాళ కీలక నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి. వివాదాస్పదమైన పౌరసత్వ సవరణ బిల్లు చెందిన సవరణ నోటిఫికేషన్ హోంశాఖ రిలీజ్ చేస్తుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికలకు ముందే సీఏఏను అమలు చేస్తామని ఇటీవల కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్న విషయం తెలిసిందే. సీఏఏ ఈ దేశానికి చెందిన చట్టమని అని, దాన్ని కచ్చితంగా నోటిఫై చేస్తామని ఆయన గతంలో అన్నారు.పాకిస్థాన్, బంగ్లాదేశ్ లాంటి దేశాల నుంచి వలస వచ్చినవాళ్లకు మతం ఆధారంగా పౌరసత్వాన్ని ఇవ్వనున్నారు. దీనికి సంబంధించిన బిల్లును 2019 డిసెంబర్‌లో క్లియర్ అయ్యింది. సీఏఏ పౌరసత్వాన్ని ఇస్తుందని, కానీ పౌరసత్వాన్ని లాక్కోదు అని షా తెలిపారు. అయితే కొందరు నేతలు మాత్రం సీఏఏను ఇప్పట్లో తమ రాష్ట్రాల్లో అమలు చేయబోమని పేర్కొన్న విషయం తెలిసిందే.

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం..
సీఏఏపై నోటిఫికేషన్ విడుదల

CAA
UNIFORM
CIVIL CODE

హైదరాబాద్ :లోక్‌సభ ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పౌరసత్వ సవరణ చట్టం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్‌లో సీఏఏ నిబంధనలను వెల్లడించింది. కేంద్ర ప్రభుత్వం 2019 డిసెంబర్‌లో పౌరసత్వ సవరణ చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదింపచేసుకొన్నది. మతపరమైన హింస కారణంగా 2014, డిసెంబర్ 31 కంటే ముందు పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘానిస్థాన్ నుంచి భారత్‌కు వలస వచ్చిన హిందువులు, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు, క్రిస్టియన్ మతస్తులకు పౌరసత్వం ఇచ్చేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.అయితే 1955 పౌరసత్వ చట్టాన్ని సవరిస్తూ తీసుకొచ్చిన ఈ కొత్త చట్టంలో ముస్లింలను మినహాయించడం వివాదానికి దారితీసింది. ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రధానంగా ఈశాన్య రాష్ట్రాల్లో పెద్దఎత్తున ఆందోళనలు జరిగాయి.

'మల్లన్న' 8వ ఆదివారం వారం ఆదాయం ఎంతంటే?

చేర్యాల : కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా 8వ ఆదివారం సందర్భంగా రూ.55,18,026 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ, పునరుద్ధరణ కమిటీ చైర్మన్ పర్పాటకం లక్ష్మారెడ్డి తెలిపారు. శుక్ర(మహా శివరాత్రి),శని ఆదివారాలలో ఆర్జిత సేవలు, గదులు, దర్శనాలు, ప్రసాదాల విక్రయం తదితర వాటి ద్వారా వచ్చిందన్నారు.మహా శివరాత్రి రోజున రూ. 16,54,043, శనివారం రూ.16,11,232, ఆదివారం రూ.22,52,751 వచ్చినట్లు తెలిపారు. మూడు రోజులకు మొత్తం ఆదాయం రూ.55,18,026 స్వామి వారి ఖజానాకు సమకూరినట్లు చెప్పారు. ఉత్సవాల సందర్భంగా ప్రతి ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో స్వామి వారి ఆదాయం మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయవర్గాలు వెల్లడించాయి.

దారుణం.. 'జై అల్లు అర్జున్' అనాలంటూ ఓ యువకుడిని చితకబాదారు..

బెంగళూరు : పాన్ ఇండియా సినిమాలతో టాలీవుడ్ హీరోలకు ఇతర రాష్ట్రాల్లోనూ అభిమానులు ఏర్పడ్డారు. అయితే కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో అల్లు అర్జున్ అభిమానులు రెచ్చిపోయారు. ఓ గ్రౌండ్‌లో ఉన్న ఓ యువకుడిని కొంత మంది చుట్టుముట్టారు. జై అల్లు అర్జున్ అనాలంటూ అతనిపై పంచుల వర్షం కురిపించారు. రక్తం వచ్చే దాకా అతని ముఖం, తలపై పిడి గుద్దులతో విరుచుకుపడ్డారు. జై అల్లు అర్జున్ అనరా.. అప్పుడు వదులుతాం అంటూ దాడికి పాల్పడ్డారు. అయితే బాధిత యువకుడు ప్రభాస్ అభిమాని అని తెలుస్తోంది.

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
సినిమా
గురువారం, మార్చి 28 2024

మంచు విష్ణు ‘కన్నప్ప’

ఫస్ట్ లుక్ అప్‌డేట్ వచ్చేసింది



టాలీవుడ్ హీరో మంచు విష్ణు హీరోగా రూపొందుతోన్న తాజా సినిమా ‘కన్నప్ప’ . దూర్జటి విరచిత ‘శ్రీకాళహస్తీశ్వర మహత్యం’ కావ్యం ఆధారంగా మంచు విష్ణు నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ న్యూజిలాండ్‌లో జరుగుతుంది. ఇక అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం రూపొందుతోంది.

ఈ సినిమాకు సంబంధించి ఇప్పటికే మోషన్ పోస్టర్ విడుదల చేసిన విషయం తెలిసిందే.తాజాగా మూవీ నుంచి మేకర్స్ ‘కన్నప్ప’ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మహాశివరాత్రి కానుకగా.. మార్చి 08 మధ్యాహ్నం 2.55 గంటలకు విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇక ఈ చిత్రంలో అగ్ర హీరో ప్రభాస్ శివుడి పాత్రలో నటించబోతున్నారు. ఈ విషయాన్ని మంచు విష్ణు అధికారికంగా వెల్లడించారు. కన్నప్ప మొదట నాస్తికుడు అన్న విషయం తెలిసిందే. ఆ తర్వాత శివుడికి భక్తుడిగా మారతాడు. ఇక అతడు శివుడి భక్తుడిగా ఎలా మారాడు అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

ప్రేమలు నుంచి ‘తెలంగాణ బొమ్మలు’

ఫుల్ సాంగ్ రిలీజ్

మలయాళంలో చిన్న సినిమాగా విడుదలై బ్లాక్ బస్టర్ అయిన తాజా చిత్రం ‘ప్రేమలు’ ఫిబ్రవరి 09న విడుదలైన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకెళుతుంది. ప్రముఖ మలయాళ నటుడు ఫహద్ ఫాజిల్ నిర్మించిన ఈ సినిమాను గిరీష్ ఏడ దర్శకత్వం దర్శకత్వం వహించగా.. నస్లేన్, మమితా, అల్తాఫ్ సలీమ్, మీనాక్షి రవీంద్రన్, అఖిల భార్గవన్ ప్రధాన పాత్రలు పోషించారు. మలయాళంలో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ సినిమాను తెలుగులో మార్చి 08న విడుదల చేస్తున్నారు.ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ తెలంగాణ బొమ్మలు సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఇక ఈ సాంగ్ చూస్తే.. మొత్తం హైదరాబాద్‌ని ఒక సాంగ్‌లో కవర్ చేశారని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా ఈ పాటలో వచ్చిన చార్మినార్, గోల్కొండ కోట, ట్యాంక్‌బండ్, తెలంగాణ సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జి సీన్స్ అయితే సాంగ్‌కు హైలెట్‌గా నిలిచాయి. ఇక ఈ సాంగ్ చూసిన ఓ నెటిజన్లు మా అందమైన హైదరాబాద్‌ను ఎంతో ఆందంగా చూపించినందుకు ధన్యవాదాలు ప్రేమతో మీ తెలంగాణ పోరగాళ్లు అంటూ కామెంట్ చేస్తున్నారు. ఈ పాటకు సుహైల్ కోయా లిరిక్స్ అందించగా.. కె జి మార్కోస్, విష్ణు విజయ్ పాడారు. విష్ణు విజయ్ సంగీతం అందించాడు.

ఆ వ్యాధితో బాధపడుతున్న సుహాస్..

ఇంట్రెస్టింగ్‌గా ‘ప్రసన్నవదనం’ టీజర్



టాలీవుడ్ నటుడు సుహాస్ వరుస సినిమాలతో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే అంబాజీపేట మ్యారేజీ బ్యాండు సినిమాతో హిట్ కొట్టిన ఈ హీరో మరో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ముందుకువస్తున్నాడు. సుహాస్ నటిస్తున్న తాజా చిత్రం ‘ప్రసన్నవదనం’. ఈ సినిమాకు అర్జున్ వైకే దర్శకత్వం వహిస్తుండగా.. పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. లిటిల్ థాట్స్ సినిమాస్, అర్హ మీడియా బ్యానర్‌పై మణికంఠ ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మి స్తు న్నారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా ఆకట్టుకుంది. ఇదిలావుంటే తాజాగా

ఈ చిత్రం నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఇక ఈ టీజర్ గమనిస్తే.. సుహాస్ ఈ సినిమాలో ఫేస్ బ్లైండ్‌నెస్ అనే వ్యాధితో బాధపడుతుంటాడు. ఈ వ్యాధి వచ్చిన వారు ఒక వ్యక్తికి సంబంధించి మొహం తప్ప అన్ని గుర్తుపడతారు.

మళ్లీ పోరుకు తండ్రీకొడుకులు సై ..

రానా నాయుడు సీజన్ 2 షూట్ మొదలయ్యేదెప్పుడంటే..?

టాలీవుడ్ లీడింగ్ హీరోలు దగ్గుబాటి వెంకటేశ్ రానా కాంబోలో వచ్చిన నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రానా నాయుడు అమెరికన్ హిట్ సిరీస్ రే డోనోవ్యాన్‌కు అడాప్షన్‌గా తెరకెక్కిన ఈ సిరీస్ తెలుగు, తమిళంతోపాటు వివిధ భాషల్లో విడుదలవగా.. మిక్స్‌డ్ రివ్యూస్ వ చ్చాయి. ఈ సిరీస్‌లో తండ్రీ కొడుకులుగా నాగానాయుడు (వెంక టేశ్), రానా నాయుడు (రానా) మధ్య నడిచే ట్రాక్‌లో కొన్ని అభ్యం తరకర సన్నివేశాలు పక్కన పెడితే.. మిగిలిన ట్రాక్ ఇంట్రెస్టింగ్‌గా సా గుతుంది.అబ్బాయి, బాబాయి మరోసారి రానా నాయుడు సీజన్ 2తో అలరించేందుకు రెడీ అవుతున్నారని తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే రానా నాయుడు సీజన్ 2 గ్లింప్స్ వీడియోను విడుదల చేసింది. బాధపడకండి, మీ సమస్యలన్నీ సరి చేసేం దుకు నాయుడులు తిరిగొస్తున్నారు. రానా నాయుడు సీజన్ 2 త్వరలో రాబోతోంది.. అంటూ రిలీజ్ చేసిన సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తోంది. తాజాగా సీజన్ 2 ఎప్పుడు మొదలవుతుందో తెలియజేసే అప్‌డేట్ తెరపైకి వచ్చింది. లేటెస్ట్ టాక్ ప్రకారం మార్చి 25న షూటింగ్ షురూ కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కూడా త్వరలోనే ఉండ బోతుందట.సుపర్న్ వర్మ, కరణ్ అన్షుమన్ డైరెక్ట్ చేసిన రానా నాయుడులో సుచిత్ర పిళ్లై, గౌరవ్ చోప్రా, సుర్వీన్ చావ్లా, ప్రియా బెనర్జీ, ఆదిత్యా మీనన్, అభిషేక్ బెనర్జీ, సుశాంత్ సింగ్, మిలింద్ పాఠక్, ఆశిష్ విద్యార్థి కీలక పాత్రల్లో నటించారు.

వినోదరంగంలో నూతన అధ్యాయం.

గవర్నమెంట్ ఓటీటీ ప్లాట్‌ఫాం వచ్చేసింది

వినోదరంగంలో ప్రైవేట్ సంస్థలదే టాప్ పొజిషన్ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా రకాల డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ మార్కెట్‌లో సందడి చేస్తున్నాయి. ప్రేక్షకుల అభిరుచులకు అనుగుణంగా కంటెంట్ ఆధారంగా పలు ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతున్నాయి. కాగా తొలిసారి మార్కెట్‌లోకి ప్రభుత్వ ఓటీటీ ప్లాట్‌ఫాం ఎంట్రీ ఇచ్చింది. భారత తొలి ఓటీటీ ప్లాట్‌ఫాం కేరళ ప్రభుత్వం లాంఛ్ చేసింది. కైరాలీ థియేటర్‌లో జరి గిన ఈవెంట్‌లో యాప్‌ను కేరళ సీఎం పినరయ్ విజయన్ లాంఛ్ చేశారు.మలయాళం సిని మా ఇండస్ట్రీని ప్రమోట్ చేయ డంలో భాగంగా కేరళ స్టేట్ ఫిలిమ్ డెవల ప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఈ యాప్‌ను రూపొం దించింది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ కల్చ రల్ అఫైర్స్ ఈ యాప్‌ను నిర్వహిం చనుంది. ప్రస్తుతం సీస్పేస్‌లో 42 సినిమాలు, 35 ఫీచర్ ఫిలిమ్స్, 6 డాక్యుమెం టరీలు, 1 షార్ట్ ఫిలిం అందు బాటులో ఉన్నాయి.

ఆ సినిమా ఫస్ట్ డే ఫస్ట్ షోకి

వెళుతున్న రాజమౌళి.?

టాలీవుడ్ దర్శక దిగ్గజం రాజమౌళికి సినిమాలంటే పిచ్చి అన్న విషయం తెలిసిందే. ఏ సినిమా విడుదలైన టాక్ బాగుంటే థియేటర్‌కు చెక్కేస్తాడు. ఇక రాజమౌళి చాలావరకు ప్రసాద్స్ మల్టీప్లెక్స్‌లోనే సినిమా చూడటానికి వెళతారు. అయితే తాజా సమాచారం ప్రకారం రాజమౌళి మలయాళంలో బ్లాక్ బస్టర్ అయిన ప్రేమలు సినిమా చూడటానికి వెళుతున్నట్లు టాక్.మలయాళం నుంచి వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ చిత్రం ‘ప్రేమలు’. గిరీష్ ఎడి దర్శకత్వం వహించిన ఈ సినిమా హైదరాబాద్ బ్యాక్‌డ్రాప్‌లో రొమా ంటిక్ కా మెడీ ఎంటర్‌టైనర్‌గా వచ్చి ఈ సంవత్సరం మాలీవుడ్‌లో విడుదలైన బ్లాక్‌బస్టర్‌లలో ఒకటిగా నిలిచింది.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Fiat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Edil Kapra, Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35658720, RNI Reg NO: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written